నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
7 ఏప్రిల్
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ప్రచారంలో దూసుకెళ్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

### అడుగడుగునా పూలవర్షం, మహిళల స్వాగతం
### ప్రజా సమస్యల పరిష్కారంలో వైకాపా విఫలం
### టిడిపితోనే యువతకు ఉపాధి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 17, 18 వార్డులలో శనివారం గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్.డి.ఎ కూటమి కేంద్రం, రాష్ట్రంలో అధికారం రావటం ఖాయమని, తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు లభిస్తాయని అన్నారు. రాష్ట్రం వలసలకు నిలయంగా మారిందని అన్నారు. ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి, దర్శి ఎమెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని, గొట్టిపాటి కుటుంబం ఎల్లప్పుడూ మాట మీద నిలబడే కుటుంబం అన్నారు. రెండు వార్డులలో మిగతా 3లో

# వైకాపా పాలనలో దళితులపై దమనకాండ

### సామాన్యుడి నుంచి శాసనసభ్యుడి వరకూ బాధితులే
### అన్ని వ్యవస్థలను నాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం
### అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కొణిదెన గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీ ,గంగ పాలెంలో 8వ రోజు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ ఎథకాలను వివరిస్తూ మిగతా 3లో

## కందుకూరులో జగన్ రోడ్‌షో





కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి కందుకూరు మీదుగా కొండపి నియోజకవర్గం చేరుకుంది. శనివారం మేము సిద్ధం కార్యక్రమం అనంతరం మార్కాపురంలో జరిగే కార్యక్రమానికి వెళుతూ సీఎం కాన్వాయ్ కందుకూరు మీదుగా చెన్నిపాడు బస కేంద్రం వద్దకు చేరుకుంది. జగన్మోహన్‌రెడ్డి కాన్వాయ్ కందుకూరు పట్టణానికి చేరుకోగానే వైకాపా నాయకులు అభిమానులు పోస్ట్ ఆఫీస్ సెంటర్‌కు చేరుకున్నారు. గజమాలతో జగన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు సాగారు. జగన్మోహన్ రెడ్డి వెంట వైకాపా నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ్ సాయిరెడ్డి, కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, బాలినేని శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.



7 లో...

## సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో దామచర్ల

కమ్మపాలెం ఇఫ్తార్ విందులో పాల్గొన్న జనార్దన్




## మాజీ సైనికుడు గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న తాండ్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు నంగనం నాగరాజు కు చెందిన నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబ ఓశివరావు.ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, దేశ రక్షణ లో తరించిన మాజీ సైనికులు క్రమశిక్షణ కలిగిన జీవనం సాగిస్తూ నూతన గృహాలను సైతం నిర్మించుకుంటూ ప్రజా జీవితంలో తమ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవనం సాగించటం శుభ పరిణామం అని కొనియాడారు. నూతనంగా గృహ ప్రవేశం చేసిన మాజీ సైనికుడు నంగనం నాగరాజు కుటుంబ సభ్యులకు బాపట్ల జిల్లా మాజీ సైనికుల తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణా రావు, రుఖ్మదర రావు, వీరాస్వామి, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, పోతురాజు రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నిండినప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి: ఆర్డిఓ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు కొత్త ఓటు కోసం అప్లికేషన్ పెట్టుకోవాలని ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలో శనివారం ఓటు విధి విధానాలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరిపై ఉందని ఆమె తెలిపారు. ఓటు వేయకుండా ఉండటం ప్రజాస్వామ్యం కాదని కావున అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె కోరారు. 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దర ఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. వేసవికాలం దృష్టి లో పెట్టుకొని మండల తహసిల్దార్ అవసరాల కోసం ఆఫీసులకి వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని ఏర్పా టు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆర్డీవో చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎంపీడీవో అద్దంకి శ్రీనివాసమూర్తి, ఆర్ ఐ మౌనిక, పంచాయతీ కార్యదర్శి విజయబాబు, వీఆర్వో రమేష్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూచేపల్లికి జడ్పిటిసి మారం జన్మదిన శుభాకాంక్షలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ తనయుడు వైఎస్ఆర్‌సిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూచ ేపల్లి శివప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాళ్లూరు మండల జడ్పీటీ సభ్యులు మారం వెంకట్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంకొండ వారి పాలెం గ్రామ సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, రాజానగరం సర్పంచ్ వలి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేర ప్రవృత్తి కలిగిన వారిపై నిరంతరం నిఘ ఉంటుంది: జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏప్రిల్ 6న శనివారం నాడు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కేంద్ర సాయుధ బలగాలతో కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలలో కవాతు నిర్వహిస్తూ, వాహన తనిఖీలు నిర్వహించి, చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క గృహాలను సందర్శించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అంతేకాకుండా సమస్యాత్మక గ్రామాలలో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలతో పికెట్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడమే ప్రధానమైన లక్ష్యంగా



పెట్టుకొని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా పోలీస్ అధికారులు సాయుధ బలగాలతో సమస్యాత్మక గ్రామాలలో కవాతు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. చెడు నడత కలిగిన, గతంలో నేరాలు చేసిన వారి గృహాలను పోలీసు అధికారులు, సాయుధ బలగాలతో పాటు సందర్శించి, వారు ఏటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యత్మకమైన గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఆ గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వీరు వెంటనే స్పందించి ఆ ప్రదేశానికి చేరుకుని శాంతి భద్రతలను పరిరక్షిస్తారని తెలిపారు. చెడు నడత కలిగిన, గతంలో వివిధ కేసులలో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తుల పై నిరంతరం నిఘా వుంటుందని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, ఎవరైనా ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# టీడీపీలో చేరిన మత్స్యకార కుటుంబాలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం ఉప్పూడి గ్రామపంచాయతీ పరిధిలోని గుడి కాయలంకలో నివాసం ఉంటున్న 50 కుటుంబాలకు చెందిన వైఎస్ఆర్ పార్టీ సానుభూతి పరు లు శనివారం గుడికాయలంక మాజీ ఎం పి టి సి యరగళ్ళ వీరయ్య వారి కుమారులు యరగళ్ళ శ్రీనివాసరావు( వాసు). యరగళ్ళ శ్రీనివాసరావు (మాజీ సర్పంచ్ )ల ఆధ్వర్యంలో చేరారు. వీరికి స్థానిక శాసనసభ్యులు కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనగానే మాట్లాడుతూ జగన్ రెడ్డి అబద్ధాల పునాదులపై నిర్మించిన పార్టీని రానున్న ఎన్నికలలో భూస్థాపితం చేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా బీసీలను దగా చేశారని ఇలాంటి వ్యక్తులను బీసీ ఉపకు లాలు తరిమి వేయడానికి సిద్ధంగా ఉన్నాయన్న సంగతి జగన్ గుర్తెరిగి బీసీలపై కపట ప్రేమను చూపిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ జగన్ రెడ్డి చేస్తున్న మోసాన్ని గుర్తిస్తున్నారని అందుకని అవినీతి పార్టీని వదిలి రాష్ట్ర అభివృద్ధిని ఆకాం క్షించే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి



రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు అభివృద్ధికి దూరం చేశారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) తాతా ఏడుకొండలు, పంతాని మురళీ దరరావు,రేపల్లె రామా ంజనేయులు, దామెర్ల రాజారావు, మోర్ల వెంకట రమణ,రేపల్లె బసవపున్నయ్య, కొలసాని రాము,కేసన రామకృష్ణ,డొక్కు బుజ్జి, యారగళ్ల ధర్మతేజ,మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ మోపిదేవి సాంబశివరావు, మోపిదేవి శ్రీనివాసరావు ,పురమా కోటేశ్వరావు కన్నా శ్రీనివాసరావు, చిన్నబ్బాయి, మోపిదేవి రాంబాబు, చిప్పల బాలాజీ, కన్నా చిన్నబ్బాయి, కన్నా శ్రీరామ్ మూర్తి, కాన్నా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు...

## ప్రచార కార్యక్రమంలో వరికూటి అశోక్ బాబు



కొల్లూరు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులోని ఎస్సీ కాలనీలలో శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు వేమూరు నియోజ కవర్గ వైసీపీ అభ్యర్థి వరి కూటి అశోక్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగామ సురేష్, వేమూరునియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అను నన్ను అత్యధిక మెజార్టీ లతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లూరు మం డల వైసీపీ పార్టీ అధ్యక్షులు సూర్యదేవర రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్య క్షులు మురాల రాంబాబు, వైసిపి నాయ కులు కమ్మెల సాంబశి వరావు, జడ్పిటిసి సభ్యులు చొప్పర సుబ్బారావు, దున్న మేరీస్ బాబు, దున్న వెంకయ్య, కూచి పూడి మోష, చిలకా ప్రకాశం, అళ్ళమూడి మధు, చొప్పర సత్యనారాయణ, ఎం పీటీసీ సభ్యులు బుల్ల నవరత్నం, రమేష్ కొల్లూరు మండలం వైసిపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలోని ప్రజలంతా వడదెబ్బ బారిన పడకుండా తగు సూచనలు, జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్



ఎస్ విజయమ్మ కోరారు. దీనికి సం బంధించి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాపట్ల జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. ప్రజలు ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు బయట తిరగరాదని ఒకవేళ అత్యవసర పరిస్థితులు బయటికి రావాల్సి వచ్చినట్లయితే తప్పనిసరిగా తలకు టోపీ, గొడుగు గాని ఉపయోగించాలని చెవులకు వేడిగాలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వేసవికాలంలో ఎక్కువగా మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్లూకోజ్ లాంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని మాంసాహార వినియోగం తగ్గించాలని వీలైనంతవరకు కాటన్ దుస్తులు




ధరించాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా వడదెబ్బ కు గురి అయినట్లయితే వారిని త్వరగా చల్లని నీడ గల ప్రదేశానికి చేర్చి చల్లని నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తుడవాలని వారిని వీలైనంత త్వరగా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

# పవన్ కళ్యాణ్ హత్య కు జగన్ మహా కుట్ర: వేల్పూరి శ్రీనివాసరావు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పిఠాపురం లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద బ్లేడ్ బ్యాచ్ తో విష ప్రయోగం,పవన్ కళ్యాణ్ ను అంతం చేయడానికి జగన్ కుట్ర లో భాగమేనని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు.శనివారం భట్టిప్రోలులో విలేకరులతో మాట్లాడుతూ గతంలో వై యెస్ రాజశేఖరరెడ్డి శాసనసభ్యులు గా ఉన్న వంగవీటి మోహన్ రంగా, పరిటాల రవి హత్య కేసులో ప్రధాన కుట్ర దారుడు అని,1970 నుండి వై యెస్ రాజా రెడ్డి,రౌడీ గా గనుల వ్యాపారం చేసే వెంకటసుబ్బయ్య నుండి అనేకమందిని కిరాయి హత్యలు చేసిన విషయం తెలిసిందే.



రాష్ట్రంలో జగన్ చేసే అవినీతి,అక్రమాలు, దోపిడీ,దాడు లు, హత్యలు ను ప్రశ్నించే ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కడే. అందుకే పవన్ కళ్యాణ్ ను అంతం చేయడానికి ఎన్నికల లోపు వంద కుట్రలు చేయడానికి జగన్ సిద్ధంగా ఉన్నాడు. మనమంతా జగన్ చేసే కుట్రలు ను అడ్డుకుని, పవన్ ను కాపాడుకొందా మన్నారు. రాష్ట్రాన్ని ముక్కలు చేయాలని కుట్రలు చేస్తున్న జగన్ ను రాజకీయ సమాది చేయడానికి అందరూ సిద్ధంగా ఉండాలని వేల్పూరి పిలుపునిచ్చారు.వంగవీటి మోహన్ రంగా హత్యకు రూ 500 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని,రంగా హత్య కేసులో నిందితుని కి సిఎం రాజశేఖరరెడ్డి బహుమతి గా ఇచ్చిన విషయం తెలిసిందేనన్నారు. 1994 సంవత్సరంలో సిఎం కోట్ల విజయ భాస్కర రెడ్డి ని సిఎం పదవి నుండి దించి,తాను సిఎం కావాలని అవసరానికి ముద్రగడ పద్మనాభం తో దీక్ష కు కుట్ర పన్నాగం,అదే విధంగా సిఎం మర్రి చెన్నారెడ్డి ని దించి,తాను సిఎం కావడం కోసమే హైదరాబాద్ లో హిందూ-ముస్లిం సోదరుల మధ్య చిచ్చు పెట్టి 400 మంది హత్యకు కారకుడైన విషయం,మర్రి చెన్నారెడ్డి స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారన్నారు. ఇంతటి నేర చరిత్ర కలిగిన కుటుంబానికి చెందిన జగన్ అధికార దాహం కు,అడ్డు వస్తున్నాడని ప్రతిపక్ష నాయకుడు పవన్ కళ్యాణ్ ను హత్య చేయాలని కుట్రలు చేయడం అత్యంత దారుణమైన విషయమ ని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# అవినీతిపరుడుని సాగనంపడానికే టిడిపి జనసేన బిజెపి కూటమి





## గుడి కాయలంక గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అవినీతి పునాదులపై అధికారం చేపట్టి అవినీతిని ఆదర్శంగా తీసుకున్న జగన్‌రెడ్డిని సాగనంపటానికే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిగా ఏర్పడ్డాయని స్థానిక శాసనసభ్యులు కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని నగరం మండలం పెద్దవరం, తోటపల్లి, నిజాంపట్నం మండలం బొర్రవారిపాలెం, రేపల్లె మండలం గుడికాయలంక గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలతో పాటు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వాలంటరీలను తన సొంతపార్టీ మనుషులు అంటూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వాలంటీర్లను విధుల నుంచి దూరం చేసిందని చెప్పారు. శవ రాజకీయాలకు అలవాటు పడిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఫిర్యాదుతో వాలంటీర్లను తీసివేసారని అవ్వ తాతలను నమ్మించే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయితే అవ్వ తాతలకు పింఛన్ అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉన్నప్పటికీ ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4000 పింఛన్ అందజేస్తామన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి రూ.3000, జులైనెలలో వచ్చే రూ.4000 మొత్తం రూ.7000 లు పింఛన్లు జూలై ఇవ్వటం జరుగు తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను, బిసి డిక్లరేషన్ ద్వారా అమలయ్యే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఆడబిడ్డనిధి కింద 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు చదువుతున్న ఒక్కొక్కరికి రూ.15000, ఇంటింటికి తాగునీటి పథకం ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తామని, ప్రతి రైతుకు ఏటా రూ .20 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. యువగళం నిది కింద నెలకు రూ.3000లు నిరుద్యోగ భృతి ఇస్తామని, 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రజలకు వివరించారు.ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు యువత బంగారు భవిష్యత్తు కొరకు కూటమి గా ఏర్పడినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి భారీ షాక్

### తెలుగుదేశం పార్టీలో చేరిన 120 కుటుంబాలు

### ఇంటూరి నాగేశ్వరరావుకు జైకొట్టిన మహదేవపురం

### ఉలవపాడు మండలం నుంచి పెరుగుతున్న చేరికలు

### ఇంటూరి నాయకత్వానికి జై కొడుతున్న ఆర్యవైశ్యులు



కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు మండలం మహాదేవపురం గ్రామస్తులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. పంచాయతీ పరిధిలోని 120 కుటుంబాల వారు, ఆ పార్టీని వీడి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ సలహాదారు గుళ్ళా శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, మహేంద్ర, దామచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. కాంతి నగర్ కు చెందిన మిడసల రవి, కొండలరావు, గడిపూడి నాగేశ్వరరావు,బీసీ కాలనీకి చెందిన వార్డు మెంబర్ బూసి కొండలరావు, యనమల నరసింహం బ్రదర్స్, శ్రీనివాస కాలనీకి చెందిన కొమ్మిరెడ్డి బ్రదర్స్, అన్నపురెడ్డి బ్రదర్స్ ఎస్టీ కాలనీకి చెందిన పాలకీర్తి రమణయ్య, ఆంజనేయులు... మాల్యాద్రి కాలనీకి చెందిన పాటికలపూడి రఘు, వెంకట్రావు... కాకిబంగారక్కపాలెం గ్రామానికి చెందిన మట్టిగుంట శ్రీనివాసరావు, మెండా వెంకటేశ్వర్లు, జంగాల మాల్యాద్రి, కమతం మాల్యాద్రి, జంగాల గంగయ్య, తలారి నాగరాజు, పర్రె మాల్యాద్రి సహా అనేక కుటుంబాల వారు ఈరోజు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు ఉంటాయని, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, బండారు సోమరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికృష్ణ, గ్రామ నాయకులు ఓరుగంటి వెంకటరావు, రాయపనేని రవి, పాపనబోయిన మురళి, గుమ్మడి మల్లికార్జున, దామా అశోక్ పాల్గొన్నారు. ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘానికి చెందిన ఎస్సీ ఎస్టీ కుటుంబాల వారు భారీ సంఖ్యలో దాసరి వెంకట్రావు, పాలకుర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెలిచెర్ల ప్రభాకర్, దాసరి వెంకటేశ్వర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. కందుకూరు పట్టణానికి చెందిన ఆర్య వైశ్యులు అప్పల సుబ్రహ్మణ్యం, అప్పల మురళీకృష్ణ కుటుంబాల వారు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు.నాగేశ్వరావు మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సుముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ట్రెజరర్ కొత్తూరి వెంకట సుధాకర్, తాత లక్ష్మణ్ పాల్గొన్నారు..

# వైకాపా పాలనలో దళితులపై దమనకాండ



**మొదటి పేజీ తరువాయి** మే 13న జరుగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎస్సీలపై దౌర్జన్యాలు పెచ్చుమీరాయని, ప్రశ్నించడమే పాపమన్నట్లు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఏకంగా ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెడుతున్న విచిత్ర పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని తెలిపారు. నాడు కాపులకు ప్రాధాన్యం కల్పిస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేసి,కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని, ఆ కార్పొరేషన్‌కు ప్రతి యేటా వెయ్యి కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. కేంద్రం కల్పించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో విద్యా, ఉద్యోగ అవకాశాల్లో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి నాయకత్వంలో దళితులపై అరాచక పాలన సాగిదని, ఈ అరాచక పాలనకు దళితులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో బలైపోయరని తెలిపారు. ఎస్సీ సోదరులు వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదింపి అందరికీ సుపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని కోరారు.

**హామీలు ఆకాశంలో.. అమలు పాతాళంలో..**



కాపులకు గత రెండు దశాబ్దాలలో జరగని అన్యాయం వైసీపీ ఐదేళ్ళ పాలనలో జరిగింది. వైసీపీ పాలనలో కాపులకు ఒనగూరిన ప్రయోజనం శూన్యం. కాపులకు అడుగడునా అన్యాయుం, అవమానాలే తప్ప వారికి జరిగిన ప్రయోజనం శూన్యం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు కాపులకు ఏ ప్రభుత్వంలో జరగని అన్యాయం వైసీపీ ప్రభుత్వంలో జరిగింది. కాపు సోదరుల సంక్షేమానికి పాటు పడింది తెలుగుదేశం ప్రభుత్వమే అని, నాడు కాపులకు ప్రాధాన్యం కల్పిస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేసి, కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని, ఆ కార్పొరేషన్ కు ప్రతి యేటా వెయ్యి కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవహక్కుల సంఘం ఉపాధ్యక్షులు అర్వపల్లి ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచ్ చెరుకూరి ఆంజనేయులు, అడుసుమల్లి శ్రీ హర్ష, ఉమామహేశ్వరరావు, స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీరామ్‌లో ఇఎన్‌టి, చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు

### నెల రోజుల పాటు ఉచిత వైద్య సేవలు

### హాస్పటిల్ అధినేత డా. చాపల వంశీ కృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రజలకు సౌకర్యార్థం నగరంలోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఇయన్‌టి, చిన్న పిల్లల విభాగాల నందు నెల రోజుల పాటు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు శ్రీరామ్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డా. చాపల వంశీ కృష్ణ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. హాస్పిటల్‌లో చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లల విభాగాల నందు ఈ ఏప్రిల్ నెల మొత్తం ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. ప్రముఖ ఇయన్ టి. వైద్యులు డా. నడికట్టు మౌనిక రెడ్డి చెవి, ముక్కు, గొంతు విభాగం నందు ప్రముఖ పిడియాట్రీషియన్ డా.కుట్టుబోయిన వెంకటేష్ చిన్న పిల్లల విభాగం నందు అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. శ్రీరామ్ హాస్పిటల్‌లోని ఈ రెండు విభాగాల నందు ఏప్రిల్ నెల మొత్తం ఓపి ఉచితంగా చూసి, అవసరం అయిన వారికి పరీక్షలు రాయితీపై చేయబడునని తెలియజేశారు. ఈ విభాగాల నందు సలహాలు, సందేహాల కోసం వైద్యులను 8184828282 నంబర్‌పై సంప్రదించాలని, ఈ సదవకాశాన్ని ప్రకాశం, పరిసర జిల్లాల ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

# ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీ చైతన్యకు ఆలిండియా ర్యాంకులు






కందుకూరు, మేజర్‌న్యూస్:ఐఎన్‌టిఎస్‌ఓ రెండవ దశ ఫలితాలలో స్థానిక కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించారు. ఇవే ఫలితాలలో ఒకరు ప్రథమ బహుమతి, ఇద్దరు తృతీయ బహుమతులు, ఒకరికి ఐదవ బహుమతి రాగా 55 మందికి కన్సొలేషన్ బహుమతులు మరియు 118 మంది గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూలు ప్రిన్సిపాల్ బి.సురేష్ మాట్లాడుతూ స్కూలు సిలబస్, కరికులం, విద్యాప్రణాళికల వల్ల అద్భుత ఫలితాలు వచ్చా యన్నారు. సత్తాచాటిన విద్యార్థులను ఆర్‌ఐ అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు , డీన్ జి.బ్రహ్మయ్య అభినందించారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**మొదటి పేజీ తరువాయి** ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో గురుంచి ఓటర్లుకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు నీరాజనం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఎదురేగి మహిళలు హరతులు ఇస్తూ స్వాగతించారు. రెండు వార్డుల్లో అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దారం సుబ్బారావు, వైస్ చైర్మన్ తలారి కోటయ్య, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మా అమ్మను, మాగుంట తాతయ్యను గెలిపించండి**

దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి శనివారం మన దర్శి మన లక్ష్మి అక్క ఎన్నికల ప్రచారం తూర్పు కంభంపాడు, నూజిల్లాపల్లి, సుంకరవారిపాలెం గ్రామాలలో నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మి కుమారుడు అక్షయ్ మా లక్ష్మి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తాతయ్యను గెలిపించాలని కోరాడు. ఆ బుడతడు మాట్లాడుతున్న తీరు పలువురిని అకర్శించింది. విక్టరీ సింబల్ చూపిస్తూ ప్రచారంలో పాల్గొన్నాడు. అక్షయ్ తన తాత గొట్టిపాటి నరసయ్య పోలికలతో అచ్చు గుద్దినట్లు ఉన్నట్లు పలువురు వ్యాఖ్యానించారు.

## కుట్టు మిషన్ రిపేర్ పై ఒక్కరోజు ఉచిత శిక్షణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజంలో మహిళల కు, అట్టుడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ మిషన్ రిపేర్ పై ఒక రోజు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆచార్య ఎన్జీరంగా సిఎస్సార్ కార్యక్రమ అధికారి డ్కాక్టర్ ఎం వెంకట రమణ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం శీలం వారి పాలెం లోని సేవా భారతి కార్యాలయంలో ఒకరోజు ఉచిత శిక్షణ కుట్టు మిషన్ రిపేర్ పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా విద్యతోపాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశంతో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ బులిటీ విభాగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళ అభ్యున్నతి కోసం అనేక వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే సేవా భారతీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు కుట్టు మిషన్ మరమత్తులపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ పొందిన వారందరికీ కూడా ధ్రువీకరణ పత్రాలను అందచేస్తామని మహిళలందరూ వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వై.సాయి లీల,శ్రీనివాస్, కరిముల్లా, సేవా భారతి సిబ్బంది రామకోటేశ్వరరావు, శాంతి కుమారి ఉన్నారు.

## భైరవకోనలో ప్రముఖుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం విజయ వాడ దేవాదాయశాఖ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ కె.గుణ లక్ష్మీ పలువురు కుటుంబసభ్యులు భక్తులు పర్యాటకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ గుణలక్ష్మి కుటుంబసభ్యులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధరమణారెడ్డి ఇఓ నర్రా నారాయణరెడ్డి సూచనల మేరకు అడ్వకేట్ కుటుంబ సభ్యులను అర్చకులు దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పర్యాటకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ సిద్ధం బస్సుయాత్రకు శ్రేణులు తరలిరావాలి: ముత్యాలనారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహ నరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఆదివారం కనిగిరి నియోజకవర్గ పరిధిలో ప్రవేశించి కొన కనమిట్ల జంక్షన్ వద్ద జరుగు బహిరంగసభకు మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు భారీగా తరలిరావాలని మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్, నియోజకవర్గ వైసిపి నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి ఒకప్రకటనలో వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి బస్సు యాత్రకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ వేలాదిగా తరలి వచ్చి పాల్గొంటున్నట్లు జిల్లాలో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సుయాత్ర బహిరంగసభకు మండ లం నుండి వేలాదిగా వైసీపీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ముత్యాల నారాయణరెడ్డి తెలిపారు.

# జగన్నన్న పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే సతీమణి కల్పనా రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 5వ వార్డు పరిధిలో కౌన్సిలర్ శ్రీమతి పరుచూరి సుభాషిణి (టెక్నో నాగేశ్వరరావు) ఇంటి వద్ద నుండి ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారంలో గిద్దలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, సోదరిమణులు పద్మావతి, అరుణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మెహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాలు అందించారని, లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ జగనన్నకు, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మీ ఆశీస్సులు తెలియజేయాలన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా ప్రతినిధులు పులమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వార్డులోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన అనేక రకాల సంక్షేమ పథకాల తో ప్రతి ఒక్కరూ లబ్ది పొందారన్నారు. కుల, మతాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికీ వైసీపీ పాలనలో ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు. నవరత్నాలు పథకాలతో ప్రతి గడపలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను, మమ్మల్ని ఆశీర్వదించాలని శ్రీమతి కల్పనా రెడ్డి ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో నగర పంచాయితీ నాయకులు వైస్ చైర్మన్‌లు ఆర్ది రామకృష్ణా రావు, కాతా దీపిక, జేసీస్ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ నాయుడు, బాదాం గోపాల్, కో-ఆప్షన్ షేక్ మస్తాన్ వలీ, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, మత్తయ్య, శ్రీరాములు, మానం బాలి రెడ్డి, ముద్దర్ల శ్రీను, నాసరి శ్రీను, పోలేపల్లి శివ, షేక్షావలి, పెద్ద వలీ, గర్రే సుబ్బారావు, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కంచిపల్లే సర్పంచి సమాధుల రాజేశ్వరి, నిర్మలా దేవి, రమాదేవి, అనసూయమ్మ, హారూన్ రషీద్, అంబవరపు శ్రీకాంత్ రెడ్డి, సూరేపల్లి రామకృష్ణ, గఫూర్, కలువ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట చెంచుగూడెంలో ఐ టిడీఎ ప్రాజెక్ట్ అధికారి (శ్రీశైలం) డా.బి.రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ చెంచుగూడెంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఓటరు మే 13న జరిగే ఎన్నికల్లో తమ ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందువలన ఉదయం 11 గంటలకల్లా తమ పనులు ముగించుకొని అందరూ ఇంటి వద్దనే ఉండాలని సూచించారు. అందులో భాగంగా అక్కడ నిర్వహిస్తున్నటువంటి మెడికల్ క్యాంపును సందర్శించి రోగులకు, బాలింత మహిళలకు, వృద్దులకు మందులను మరియు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఎ స్పెషల్ ఆఫీసర్ కె. నాగేశ్వరరావు, గిరిజన పాఠశాల టీచర్ యం.రంగస్వామి, మెడికల్ ఆఫీసర్ డా.మానస, సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాం రంజాన్ తోఫా ఇఫ్తార్ విందు



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలోనిజామ్ తెలుగుదేశం పార్టీ నాయకులురంజాన్ మాసంలో భాగంగా నిరుపేదలకు నిజాం ఆయన సొంత నిధులతోరంజాన్ తోఫాఅందించడంతోపాటు నిరుపేదలకు సుమారు 5000 మందికి ఇఫ్తార్ విందు భోజనాలను ఏర్పాటు చేసి కులమతాల అతీతంగా కన్నుల పండుగ వేడుకలు నిర్వహించారు.గత మూడు సంవత్సరాలనుండి రంజాన్ తోఫా అందిస్తూ ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేస్తున్నారు. నిజామ్ సాక్షాత్తు ఆ దైవం రూపంలో నిరుపేదల కుసేవలుసహాయాలుచేస్తున్నారు. బాపట్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేసిన మాట్లాడుతు రంజాన్ మాసం లో ఎవరు పస్తులు ఉండకూడదు అనే ఉద్దేశ్యం తో సుమా రు1000మందికి తోఫా అందించటం హర్షించదగ్గ అంశం అన్నారు. రాజకీయం లో అతి చిన్న వయసు లోనే అందరిని కలుపుకొని వెళ్లే మంచి మనసు నిజాం సొంతం అన్నారు. అందరి నాయకులతో దగ్గరగా ఉంటూ పార్టీ కోసం కష్ట పడటం తన గెలుపుకు నిజాం చేస్తున్న కృషి తన కు అదృష్టమని వేగేసిన నరేంద్ర కొనియాడారు.పేదలకు రం జాన్ తోఫా వేగేసిన నరేంద్ర చేతుల మీదుగా నిజం అందిం చారు.ఈ కార్యక్రమంలోబాపట్ల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వేగేసిన నరేంద్ర వర్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావి పూడి నాగమల్లేశ్వరరావు, పిట్టలవాని పాలెం మండల టీడీపీ నాయకులు టీడీపీ మండల అధ్యక్షుడు అఫ్జల్, మహిళా మండలి అధ్యక్షురాలు సొపాటిగ్లోరీ సాంబ రాజు,వెంకట ప తి రాజు, పార్లమెంటరీ మైనారిటీ అధ్యక్షుడు ఖాసీం,ఛందోలు గ్రామ మైనారిటీ అధ్యక్షుడు మీరా, కిషోర్ పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ ఆ పార్టీపై ప్రశంసల వర్షం కురిపించారు. బీజేపీ ప్రస్తుతం భారతీయులు ఇష్టపడే పార్టీగా మారిందని కొనియాడారు. ప్రజలు మరోసారి కాషాయ పార్టీకి పటం కడతారని దీమా వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంగా ప్రజల మన్ననలను పొందిన పార్టీగా అవతరించిందని తెలిపారు. 21వ శతాబ్దంలో దేశానికి నాయకత్వాన్ని అందించగల ఏకైక పార్టీగా యువత చూస్తున్నారన్నారు. అవినీతి, కులతత్వం,మతతత్వం ఓటు బ్యాంకు రాజకీయాల సంస్కృతి నుంచి దేశాన్ని బీజేపీ విముక్తి చేసిందని చెప్పారు.నేటి భారతదేశంలో, ఎలాంటి వివక్ష లేకుండా స్వచ్ఛమైన, పారదర్శకమైన పాలనకు ప్రాధాన్యత కల్పిస్తుంది. అందుకే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతు న్నాయని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు బిజెపి తోనే అని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానిక బిజెపి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పామంచి రాంబాబు, నియోజకవర్గ కన్వీనర్ కొమ్మ బోయిన మనీ యాదవ్, జిల్లా ఓ బిసి మోర్చా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం. మణికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగ్గుణ గణేష్ బాబు, పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, బాపట్ల రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు కే. సూర్యనారాయణ,పీవీ పాలెం మండలం అధ్యక్షుడు టి శ్రీనివాసరాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గుమ్మడి సాంబశివరావు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బేతపూడి వెంకటేశ్వరరావు, బాపట్ల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ఎన్. పే రెడ్డి, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ బి. బాల నారాయణ, బాపట్ల మండల ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు దేవర. మాధవి, రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యరావు, సీనియర్ నాయకులు కరీముల్లా బాబు నాగేంద్ర,పీవీ పాలెం మండలం అధ్యక్షు డు టి శ్రీనివాసరాజు అన్నం వెంకటేశ్వరరావు, బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయ కార్యదర్శి కొర్రా వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఇంటింటి ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థి పగడాల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి ఒంగోలులో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జరిగిన ప్రోగ్రాంలో పాల్గొని గిద్దలూరు నియోజకవర్గంలో డోర్ టు డోరు కాంగ్రెస్ పార్టీ షర్మిల పర్మిషన్ తీసుకొని తొందరలో గిద్దలూరు ప్రాంతం కాంగ్రెస్ కార్యకర్తలతో తిరుగు తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల రంగస్వామి తెలియజేశారు.

## బ్రహ్మంగారి గుడిలో చోరీ



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కురిచేడు గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించబడిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గుడిలో కొందరు దుండగులు జొరబడి చోరీకి పాల్పడ్డారు. మహిమాన్వితుడైన యోగుల గుడిలోనే దొంగలు తమ చేతివాటాలు చూపటం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీస్తు న్నారు. శుక్రవారం రాత్రి దొంగలు తమ చేతులకి అని చెప్పి గుడిలో జొరబడి దొంగతనంగా గుడిలో ఉన్న హుండీ తీసుకెళ్లి సమీపంలో ఉన్న పొలంలో హుండీ ని పగలగొట్టి నగదుని ఎత్తుకె ళ్లారు. అత్యంత విశ్వాసంగా గుడి అభి వృద్ధి కోసం తమ మొక్కుబడిని తీర్చు కుంటూ రెండింటికి సంబంధించి హుండీలో ఎంతో కొంత నగదు వేస్తూ దేవుడి గుడి అభివృద్ధి కోసం వేసిన కానుకలను మాయం చేయడం పట్ల విశ్వాసం దెబ్బతింటుందని ఇలాంటి దొంగతనాలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన ప్రజలందరికీ అలాగే కొంత పోలీసులు కూడా సహకరించాలని భక్తులు కోపోతున్నారు.

## మహిళలో ఓటింగ్ శాతం పెంచేందుకు సఖి పోలింగ్ బూత్




రేపల్లె, మేజర్‌న్యూస్: మహిళల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు సఖి పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని ఆర్డీవో హెలీ షారోన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెనుమూడి పంచాయతీలో పోలింగ్ బూత్ నెంబర్ 60 ను ఆదర్శ సఖీ పోలింగ్ బూత్ ను ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ సఖి ఆదర్శ పోలింగ్ బూత్ పెనుమూడి గ్రామంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కువ మంది మహిళా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు ఆకర్షించేందుకు సఖి బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సఖి ఆదర్శ బూత్‌లను మహిళా సిబ్బందితో నిర్వహిస్తారని అన్నారు. మహిళలకు ఎన్నికల సరళి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలలో ఓటింగ్ పై అవగాహన, ఓటింగ్ శాతం పెంచే చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీంద్ర, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ, సిబ్బంది తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## తెనాలి కూటమి అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన జనసేన బి టీం



బాపట్ల, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ పి ఎ సి చైర్మన్, తెనాలి నియోజకవర్గ ఉమ్మడి జనసేన, టిడిపి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా తెనా లి జనసేన పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి మొక్కని బహుకరించిన ఉమ్మడి గుంటూ రు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి, కారు మూరి ఆంజనేష్, చిలకల సురేంద్ర, శివ బాపట్ల జనసేన టీం.

## పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పలు కార్యక్రమాలకు శనివారం అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరైనారు. మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఏల్చూరి శ్రీనివాస రావు కుమారుని వివాహం పురస్కరించుకొని హాజరై చిరంజీవి, ప్రియాంకలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బొజ్జా సామ్రాజ్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.



# అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

### - ముఖేష్ కుమార్ మీనా





బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తన నియమావళి, సీజర్ మేనేజ్మెంట్ విధానాన్ని అధికారులు పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఎన్నికల నిర్వహణ, ముందస్తు సంసిద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో విజయవాడ నుంచి శనివారం ఆయన వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి అన్నారు. ఎక్స్ పెండేచర్ కమిటీ పనితీరుపై ప్రత్యేక పరిశీలకులు అన్ని జిల్లాలకు రానున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఓపికగా విని పరిష్కరించాలన్నారు. అధికారులు జవాబుదారీ తనంతో బాధ్యతగా పనిచేయాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, నగదు, ఇతర బహుమతులు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రభుత్వ వాహనాలు, స్థలాలను వినియోగించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల కంట్రోల్ రూమ్, జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీపై ప్రజలలో విస్తృతమైన ప్రచారంతో అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలుసూచనలు చేశారు. ఈ సమావేశంలో బాపట్ల నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబా బు, ఆర్వోలు, నోడల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు, పోతలపాడు, నాగెళ్లముడుపు గ్రామాలకు చెందిన సుమారు 21 మంది వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామ పత్రాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు జగనన్న మాటపై వాలంటీర్లుగా చేరి సుమారు 50 నెలల పాటు ప్రజలకు సేవలు అందించాము. ప్రస్తుతం ఎన్నికల దృష్ట్యా మమ్ములను ప్రజాసేవ చేయకుండా ప్రక్కన పెట్టడంతో మాకు చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రజా సేవ చేయలేని ఇలాంటి వాలంటీర్లు అధికారం లేనప్పుడు కొనసాగలేమని తెలిపారు. దీంతో మాకెందుకు ఈ పదవి అంటూ జగనన్నకు తోడుగా పార్టీ సేవ చేస్తామని స్వచ్ఛందంగా రాజీనామాపత్రాలనుఅందజేయడం జరిగింది అన్నారు. ఇక భవిష్యత్తులో మేము ఏ పని చేసినా మాపైఎలాంటి నిబంధన ఉండవని స్వేచ్ఛగా మా పనులు మేముచేసుకుంటామని వారు తెలియజేశారు. రాజీనామాలు సమర్పించిన వారిలో రవితేజ, గురవయ్య, మీరావలి, సురేష్, తిరుపతయ్య, వెంకట రామాంజనేయులు, బైరెడ్డి వెంకటరెడ్డి, సుభాషిణి, చిన్న గురవయ్య, భ్రమరాంభిక, అన్నపూర్ణ, ప్రభాకర్, చిన్న గురవయ్య, శ్రావణి, సిహెచ్ శ్రీదేవి, చంద్రకళ, రాజశేఖర్ బాబు, బాలాంకమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కటారిపాలెం సంపూర్ణ మద్దతు ఆమంచికే



వేటపాలెం, మేజర్‌న్యూస్: 2014 ఎన్నికల లో ఎలాంటి డబ్బులు కూడా ఆశించకుండా కటారిపాలెం గ్రామ ప్రజలు సంపూర్ణంగా ఆ రోజు మద్దతు ప్రకటించి నూటికి నూరు శాతం ఓట్లను ఆమంచి కృష్ణ మోహన్ గుర్తు అయిన ఆటో గుర్తుకు వేసి ఆమంచి గెలుపులో ముఖ్య భూమిక పోషించటం జరిగింది. తదుపరి జరిగిన 2019 ఎన్నికలలో పెద్ద ఎత్తున ప్రలోభాలకు తెరలేపటంతో పాటు, భారీ మొత్తంలో డబ్బు ఆశ చూపటం వల్ల గ్రామంలో ఐక్యత విచ్ఛిన్నం అయ్యి ఆమంచి కృష్ణ మోహన్‌కు తీవ్ర నష్టం జరిగింది. 2019 తరువాత ఇప్పటి వరకు కటారిపాలెం గ్రామం అనేక కష్ట నష్టాలను చవి చూడటం వలన స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి (ముఖ్యంగా మహిళలు, యువకులు) గ్రామంలో ఉన్నటు వంటి పెద్దల సమక్షంలో 2014 ఎన్నికల వలె సంపూర్ణంగా గ్రామంలో ఉన్నటు వంటి అన్ని 1513 ఓట్లను అందరూ ఆమంచి కృష్ణమోహన్ కు వేయ వలెను అని స్వచ్ఛందంగా ఈనెల 4, 5వ తేదీల్లో గ్రామం మొత్తం జాలమ్మ తల్లి దేవాలయం ఆవరణలో సమావేశం అయ్యి ఆమంచి కృష్ణమోహన్ని ఆహ్వానించి హర్షద్వానాల మధ్య తెలియచేశారు. ఇది చీరాలలో రాబోయే ఎన్నికలలో ఆమంచి కృష్ణమోహన్ గెలుపునకు తొలిమెట్టుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నారు.

# చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దేవాంగపురి పంచాయతీలో గల గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం 76వ రోజుకు చేరింది. ఈ సందర్భ ంగా రోటరీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ పది నెలల నుండి ప్రతి మంగళ శనివారం అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతోందని అన్నారు. శనివారం సుమారు 60 మందికి అన్నదాన కార్యక్రమం జరిగిందని తెలిపారు. చేనేత కార్మికుడు సప్రం రోహిణి కుమార్ కుమారుడు రవికృష్ణ అనారోగ్యానికి గురి గాక రోటరీ క్లబ్ వారు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న రోటరీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏ.వి.సురేష్ బాబు, సభ్యులు ప్రతి వెంకట సుబ్బారావు, కొత్త శ్రీనివాసరావు, గుత్తి పరంజ్యోతి, సప్రం రోహిణి కుమార్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి





దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో శనివారం విషాద సంఘటన చోటు చేసుకుంది గ్రామానికి చెందిన మన్నెం కోటయ్య పుల్లమ్మల కుమారుడు మన్నెం వెంకటేశ్వర్లు( 27) పత్తి వెంకట్ నారాయణ సాలమ్మల కుమారుడుపత్తి వెంకటేశ్వర్లు (21) యువకులు ఇద్దరు మల్లెల వాగులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. చేతికి అంది వచ్చిన కొడుకులు మృతి చెందడంతో తల్లిదండ్రుల ఆర్తనాదాలు మిన్నటినాయి ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి అందిన సమాచారం మేరకు సంఘటన జరిగిన ప్రదేశాన్ని మృతదేహాల వద్దకు వచ్చి పరిశీలించి విచారించి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

## హలో మాదిగ - చలో గుంటూరు విస్తృతంగా ప్రచారం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జేపి రాజు మాదిగ గూడూరు శేఖర్ మాదిగ నాగిరెడ్డిపల్లి, కొట్టాలపల్లి, మరపుగుంట్ల, మొగుళ్లూరు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 8వ తేదీన గుంటూరులో జరగబోయే సభలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమికి ప్రతి ఒక్క మాదిగలు ఓటు వేయాలని పలు సూచనలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూచనలు ఇవ్వబోతున్నారు. ప్రతి ఒక్కరూ ఆ సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# ఉమ్మడి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశానికి కార్యకర్తలు తరలి రావాలని మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు పృధ్వి అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 6 గంటలకు చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆత్మీయ సమావేశం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేపల్లె శాసనసభ్యులు ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని వారు కోరారు.

# టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం పార్టీలోకి అలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం మండలంలోని కంకణంపాడు పంచాయతీకి చెందిన పలు కుటుంబాలు వైయస్సార్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ శాసనసభ్యులు కనిగిరి నియోజకవర్గ టిడిపి జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వీరికి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల విరక్తి చెంది తెలుగుదేశం పార్టీలోకి వలసలు ప్రారంభ మయ్యాయని చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని రంగాల్లో



అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైయస్సార్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేసి ఉగ్ర నరసింహ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం క్లస్టర్ కోఆర్డినేటర్ దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజ్, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, మీనిగా కాశయ్య, కేవలం చంద్రశేఖర్ రెడ్డి, కంకణంపాడు పంచాయతీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లికి నేతలు జన్మదిన శుభాకాంక్షలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు దర్శి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు శివ ప్రసాద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, గొల్లపాటి మోషే, మండల ఇన్‌చార్జీలు చిన్నపురెడ్డి మస్తాన్ రెడ్డి, ఎం.నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ యాడికి శ్రీనివాసరెడ్డి, మండల వైకాపా పార్టీ



అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, కోట శివలక్ష్మీ వెంకట రామిరెడ్డి, చిమాట సుబ్బారావు, మేకల చార్లెస్ సర్జన్, మందా శ్యాంసన్, సొసైటీ చైర్‌పర్సన్‌లు కుమ్మిత జయరామిరెడ్డి, వై.యలయంద రెడ్డి, మాజీ జడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ పులి ప్రసాదురెడ్డి, జిల్లా యూత్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగ మల్లేశ్వరరెడ్డి, జిల్లా గుజ్జుల తిరుపతి రెడ్డి, జిల్లా పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామకృష్ణ, సీనియర్ నాయకులు పులి బ్రహ్మారెడ్డి, పులి రవణా రెడ్డి, తూము శివ శంకర్ రెడ్డి, గుజ్జుల తిరుపతి రెడ్డి, వై.మధు, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి, నాయకులు మాజీ ఛైర్మన్ కటకం శెట్టిశ్రీనివాసరావు, గుజ్జల యోగిరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పూనూరు దేవదానం, పుట్టా హరిబాబు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





# 100 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: వైకాపాకు చెందిన 100మంది కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముండ్లమూరు మండలంలోని నాయుడు పాలెం పంచాయతీ పరిధిలోని బాల రామ్‌నగర్‌కు చెందిన 100మంది కార్యకర్తలు టిడిపిలో చేరారు. దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి కండువాలు వేసి గొట్టిపాటి లక్ష్మి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన దళితులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. దళితులపై దాడులు చేసి వారి పైన అట్రాసిటీ కేసులు నమోదు చేయించారాని అన్నారు. దళితులపై దాడులు పెరగాయని, దళితులు ను చంపి డోర్ డెలివిరి వైకాపా నేతలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పార్టీలో ఉండకూడదని నిర్ణయించుకొని టిడిపి లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ బద్రి గోపాల్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండ పాలెం ఎన్నికల ప్రచారంలో పానెం హనిమి రెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని సింగరకొండ పాలెం గ్రామం నందు శనివారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఆయనను స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ఇంటింటికి పర్యటిస్తూ గడిచిన ఐదు సంవత్సరాల



వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావాలని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా తాను ముందు ఉంటనని తమ దృష్టికి తీసుకువచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానన్నారు. అద్దంకి నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తేనీటి విందులో ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయితీ 7వ వార్డులో వైసిపి నాయకులు షేక్ అబ్దుల్లా నివాసంలో తేనీటి విందు కార్యక్రమంలో గిద్దలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలీ, 15వ కౌన్సిలర్ దేమా శ్రీరాములు, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## తెన్నేటి కృష్ణప్రసాద్‌కు ఘన స్వాగతం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు నియోజకవర్గ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక కొత్తపేట



బైపాస్ రోడ్డు పక్కన ఉన్న టిడిపి కార్యాలయంలో శనివారం తెన్నేటి కృష్ణప్రసాద్‌కు ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగత కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఉమ్మడి కూటమి నాయకులు తెన్నేటి కృష్ణప్రసాద్‌కు, ఎంఎం కొండయ్య కు గజమాల వేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాలేటి రామారావు, నాతాని ఉమామహేశ్వరావు నియోజకవర్గ నాయకులు తదితరులున్నారు.

## వైకాపా నుండి 20కుటుంబాలు టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం పరిధిలోని దొనకొండ మండలం మంగినపూడి పంచాయతీలోని చిలకలపల్లి గ్రామానికి చెందిన ఎస్సి కాలనీలకు చెందిన 20 కుటుంబాల టిడిపిలో చేరారు. టిడిపి బీజేపీ,



జనసేన పార్టీల కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, లలిత్ సాగర్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, బిసి సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, లక్ష్మిరావు, నాయకులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి, కొరిసపాడు మండలాల్లో శనివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. కొరిసపాడు మండలం అనుబ్రోలువారి పాలెం గ్రామంలో అనుబ్రోలు సింగయ్య కుమారుడు రమేష్ నిర్యాణ కార్యక్రమం శనివారం జరగగా ఈ



కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై రమేష్ బాబు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అద్దంకి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన నాగిపోగు ఆశీర్వాదం ఆదరణస్తుతి కూడికకు హాజరై వారి



చిత్రపటానికి నివాళులర్పించారు. బొజ్జ సామ్రాజ్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సూపర్ 6 పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు





**-సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి, సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం**
**-22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 22వ డివిజన్‌లో జనం కోసం జనార్ధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లు ఇంటింటా పర్యటన చేశారు. ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమపథకాల గురించి వివరించారు. ఎన్డీయే ప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా సైకిల్ గుర్తుకు ఓటేయ్యాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, జూటూరి కృష్ణ పి.వెంకటేశ్వరెడ్డి, బండారు మాధన్, డివిజన్ అధ్యక్షులు చేతరసి సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, రాఘవేంద్ర, బొల్లినేని వాసు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర నగరంలోని 7వ డివిజన్ కమ్మపాలెంలో షేక్ సుబ్బేదార్ హాజరత్ వలి(బాచి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విందును ప్రారంభించారు. ముస్లీంకు అన్నీ విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో దాచర్ల వెంకట రమణయ్య, షేక్ రషీద్, మైనారిటీ నాయకులు,మత పెద్దలు పాల్గొన్నారు.





# గొట్టిపాటి లక్ష్మికి ఘన స్వాగతం

**కంభంపాడు ఎత్తి పోతల పదకం వద్ద సెల్ఫీ తీసుకున్న గొట్టిపాటి**
**మా తాత, నా తండ్రి, మా బాబాయిని ఆదరించినట్లు నన్ను కూడా మీ ఆడ బిడ్డగా ఆదరించండి**
**దర్శిని అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలబెడత**
**ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి లక్ష్మి. మాజీ యంపిటిసితో 30కుటుంబాలు టిడిపిలో చేరిక**

ముండ్లమూరు మేజర్ న్యూస్. మండలం లో ని ప్రజలుకు మా కుటుంబ తో మంచి సంబంధాలు ఉన్నాయని దర్శి నియోజకవర్గం ఎన్. డి. ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలం లోని తూర్పు కంభం పాడు, భట్ల పల్లి, నూజళ్ల పల్లి, సుంకర వారిపాలెం గ్రామ లలో శనివారం గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాతాత గొట్టిపాటి హనుమంత రావు సమితి అధ్యక్షునిగా, ఎమెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, మంత్రి గా పని చేసారని, నా తండ్రి గొట్టిపాటి నరసయ్య, రెండు సార్లు ఎమెల్యే గా, మా బాబాయి గొట్టిపాటి రవికుమార్ మార్టూరు ఎమెల్యే గా పనిచేసారని అన్నారు. నా కంటే వారి గురుంచి మీ అందరికి బాగా తెలుసు నన్నారు. వారి ని ఆదరించినట్లు నన్ను కూడా ఆదరించాలని కోరారు. రాష్ట్రం లోనే దర్శి నియోజకవర్గం ను అభివృద్ధి చేసి ఆదర్శం గా తీర్చి దిద్దు తనాని అన్నారు. తన తండ్రి 1997లో తూర్పు కంభం పాడు, బట్ల పల్లి, నూజిల్లా పల్లి గ్రామాల కు గుండ్లకమ్మ పై 1.01నాబార్డు నిధుల తో ఎత్తి పోతల పథకం ఏర్పాటు చేశారు డెలివరీ పైపు వద్ద నిలబడి సెల్ఫీ తీసుకున్నారు. ఒంగోలు యం పి గా మాగుంట శ్రీనివాస రెడ్డి, దర్శి ఎమెల్యే గా తనను గెలిపించాలని ప్రజలు ను గొట్టిపాటి లక్ష్మి కోరారు. కార్యక్రమం నకు ముందుగా నూజ ళ్ల పల్లి లోని పోలేరమ్మ తల్లి దేవాలయం లో పూజలు నిర్వహించారు. కంభం పాడు లోగల మిట్ట పాలెం నారాయణ స్వామి దేవాలయం లో, కోదండ రామ స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించారు.

**టిడిపిలో చేరిన వైకాపా మాజీ యంపిటిసి, మరో 30కుటుంబాలు.**

తూర్పు కంభం పాడు వై. సీపీ నాయకులు మాజీ యంపిటిసి గోరంట్ల ఆంజనేయులు, మరో పది కుటుంబాలు టిడిపిలో చేరాయి.

అదే విధముగా భట్ల పల్లి లో వైకాపా కు చెందిన 20 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారికి గొట్టిపాటి లక్ష్మి కండువాలు వేసి సాధారంగా టిడిపిలోకి ఆహ్వానించారు.

# 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గొట్టపాటి లక్ష్మి ఆమె భర్త కడియాల లలిత్ సాగర్ దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు సమక్షంలో దొనకొండ మండలంలోని మంగినపూడి పంచాయతీలోని చిలకలపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను వ్యతిరేకిస్తూ వైసీపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. అందరూ సమిష్టిగా పనిచేసి దొనకొండ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, విప్పర్ల లక్ష్మీరావు, మన్నెం గాలయ్య, దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా నుంచి పలు కుటుంబాలు తెదేపాలో చేరిక



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండల కేంద్రానికి చెందిన పడిగపాటి అంజిరెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, కుమ్మిత చెంచిరెడ్డి, మరో ఏడు కుటుంబాలు టిడిపిలో చేరాయి. టీడీపీ, బీజేపీ, జనసేనపార్టీల కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. వైసీపీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతి వస్తువులపై ధరలు విపరీతంగా పెంచారని, ఆయన బాదుడు తట్టుకోలేక టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సోమేపల్లి శ్రీను, తెల్లయ్య, రంగా, నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ -జనసేన యువత సమావేశం పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో ఈ నెల 14న ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్‌లో జరుగు టీడీపీ -జనసేన యువత సమావేశం కు సంబంధించి పోస్టర్‌ను దామచర్ల జనార్దన్ చేతుల మీదగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ రవితేజ,గొల్లపోలు కృష్ణ చైతన్య, ముత్యాల కళ్యాణ్, నల్లమోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడి పాలనలో దేశం సుభిక్షం

**ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తాం**
**బిజేపి ఆవిర్భావ వేడుకల్లో యోగయ్యయాదవ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల సంక్షేమమే బిజేపి లక్ష్యంగా పని చేస్తుందని బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. శనివారం ఒంగోలులో బిజేపి జిల్లా కార్యాలయంలో 44 పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగయ్య యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ 44 సంవత్సరాల్లో బిజేపి అనేక ఆటుపోట్లును ఎదుర్కొంటూ ప్రజాధరణ పొందిందన్నారు. రెండు పార్లమెంట్ స్థానాల నుండి ఈ రోజు 303 స్థానాలు గెలిచిందన్నారు. ప్రపంచంలో 18 కోట్ల మంది నిక్షిప్తులైన కార్యకర్తలు కలిగిన ఏకైక అతిపెద్ద బిజేపి అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దేశ భద్రత మోడీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఏపిలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సిగ్గెం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శివాజీ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, జే. కృష్ణవేణి, ఎం. అమర సింహ, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ. సీతారామయ్య, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పి. లక్ష్మణ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయారావు, టి.సత్యవతీ, ఎస్. రాజేష్



వర్మ, కాటా రాధాకృష్ణమూర్తి, కొఠారి సుధాకర యాదవ్, గుర్రం రంగనాథ్, టి.తిరుమల కుంచాల శివ, తదితరులు పాల్గొన్నారు.

## దేశం పాలనలోనే అభివృద్ధి సాధ్యమయ్యింది: అనగాని



నగరం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పాలనలోనే అభివృద్ధి సాధ్యమయ్యిందని రేపల్లె శాసన సభ్యుడు, తాజా ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దవరంలో ఎన్నికల ప్రచారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొలుత గ్రామంలోని శ్రీ రంగనాయకస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన అనగాని సత్యప్రసాద్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దవరం, తోటపల్లి, జిల్లేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ పాలనలో తాను ఎమ్మెల్యేగా వున్న కాలంలోనే కోట్లాది రూపాయిల వ్యయంతో రేపల్లె నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశానని, తనను ఆదరించి రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు తమ ఓటును వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తాహసిల్దార్ అబ్దుల్ హమీద్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ ఎస్.కె అబ్దుల్ హమీద్ చలివేంద్రాన్ని శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి వసతి కల్పించి ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో జిల్లా ఉన్నతాధికారులు తీసుకున్న ఈ నిర్ణయం చాలా గొప్పది అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రం మండల పరిధి నుండి బ్యాంకుల పని మీద వచ్చే వినియోగదారులకు, బాటసారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి చలి వేంద్రాలు ప్రారంభించడం, ప్రజల దాహార్తిని తీర్చడం ఇలాంటి కార్యక్రమాలు చాలా బాగుంటాయి అన్నారు. మొదటి రోజు చలివేంద్రాన్ని బెల్లం పానకంతో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బుర్రి చంద్రశేఖర్, డిప్యూటీ తాహసిల్దార్ ఎస్కే ఖలీల్, వీఆర్వోలు ఎన్.భాస్కర్ రెడ్డి, బి.మల్లికార్జునరావు, సెక్రెటరీ వి.అచ్యుతరావు, వీఆర్ఏలు చల్లగాలి చెన్నయ్య, రంగయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 10 కుటుంబాలు టీడీపీ నుంచి మంత్రి సమక్షంలో వైసీపీలో చేరిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సాధువారిపాలెం గ్రామంలో 10 కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలో రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు సమక్షంలో పార్టీ కండవాకప్పి ఆహ్వానించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కావాలని ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీ నుంచి వైసీపీలోకి చేరుతున్నారని వచ్చిన ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తామని వా ళ్లు కూడా మన పార్టీ కలుపుకొని ఐక్యమత్యం ముందు కు తీసుకు వెళ్తారని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి మండల వైసీపీ నాయకులు పిన్నిక శ్రీనివాసులు సిహెచ్ శ్రీను, సిహెచ్ సురేష్, జిల్లా ప్రచార కమిటీ కె.ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి: అనగాని సత్యప్రసాద్







నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ వైసీపీ పార్టీ అని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. మండలంలోని బుర్రవారిపాలెం పంచాయితీ వైసిపి సర్పంచ్ కేశన ముత్యాలమ్మ, సోమయ్యలు తెలుగుదేశం గూటికి చేరారు. ఈ సందర్భంగా శనివారం బొర్రవారి పాలెం అంకమ్మ తల్లి ఆలయం ఎదురు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనగానిపాల్గొన్నారు అంతకుముందు అనగానసత్య ప్రసాద్ గ్రామంలోకి ప్రవేశించటంతో ముందుగా పుల్ల మెరక నుండి గ్రామస్తులు టిడిపి జనసేన బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి భారీ బైకు ర్యాలీలతో అనగానిని ఊరేగింపుగా బర్రవారిపాలెం గ్రామం వరకు తీసుకువెళ్లారు. ఆ గ్రామం అతా పసుపు మయము అయిపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనగాని మాట్లాడుతూ నవరత్నాలు అని చెప్పుకుని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నాలుగు పథకాలు ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా 20 సంవత్సరాల వెనక్కి నెట్టారని ఆయన తెలిపారు. ఈ గ్రామం మీద నాకు నమ్మకం ధైర్యం మొదటి నుంచి కూడా ఉందన్నారు. రాబోయేది ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలో వస్తుందని రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజనసేన జిల్లా నాయకులు మతి భాస్కరరావు, తర్వాత టిడిపి సీనియర్ నాయకులు టిడిపి సీనియర్ నాయకుడు పంతానిమురళీధర్ రావు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిపోయిన వెంకట్ యాదవ్, కేశన వాసు, బొమ్మిడి రామకృష్ణ, నాయుడు గోపి, కేసన్న సోమయ్య ,ముత్యాలమ్మ, బొర్ర సాంబయ్య, జనసేన మండల పార్టీ నాయకులు మైలా నరేష్ యాదవ్ బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ భట్టిప్రోలు లో ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో తొమ్మిదవ రోజైన శనివారం అద్దేపల్లి కొన్నిపాటి వారి వీధి, అమ్మవారి చెట్టు ఎదురుబజారు,అద్దేపల్లి గిలకల భావి ప్రాంతంలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు, ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,అవతారపు శివ నాగేశ్వర రావు,కుందేటి కోట్లు,వేల్పూరి వెంకట్రావు,లంకా ప్రసాద్, బలిజేపల్లి అర్జునరావు,పద్మజా సుబ్బు,శంషుద్దీన్, ఆదిన బసవన్నయ్య,ఇంతియాజ్,కుక్కల గోపి,బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీఎం జగన్‌కు ఘన స్వాగతం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా గత తొమ్మిది రోజుల నుండి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 9వ రోజు శనివారం నెల్లూరు జిల్లా కావలి నుండి సింగరాయకొండకు చేరుకుంది. కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, చంద్రగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. స్థానిక శానంపూడి జాతీయ రహదారిపై భారీ జన సందోహంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గజమాలతో పూల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సుపై నిలబడి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిని చూసిన వైసిపి కార్యకర్తలు ఉత్సాహంతో జగనన్న జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘానికి చెందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వారు భారీ సంఖ్యలో దాసరి వెంకట్రావు, పాల కీర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి. నాగేశ్వరరావు సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారం దరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తావ ని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెలిచెర్ల ప్రభాకర్, దాసరి వెంకటేశ్వర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూరేపల్లి పంచాయతీ గ్రామాల లో డా.అఖిలేష్ ఎన్నికల ప్రచారము



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని సురేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని వేమవరం,సూరేపల్లి, తాతావారిపాలెం,పడమటపాలెం గ్రామాలలో మాజీ మంత్రి,నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ నక్కా అఖిలేష్ శనివారం సాయంత్రంగ్రామ తెలుగుదేశం పార్టీ,జనసేన నాయకులు తో కలసి ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ 6 పధకాలు ప్రచారంచేశారు. వేమూరు నియోజకవర్గం భావితరాల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ,ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా, సాహసోపేతంగా ఎదుర్కొంటున్న మన నాయకుడు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నాయకత్వాన్ని బలపరిచే ప్రచార కార్యక్రమం ప్రారంభం లో భాగంగా ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన 2024-ఎన్నికల ప్రచార కార్యక్రమం గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని,బాబు సూపర్ 6 కరపత్రం అందచేసి ప్రజలకు వివరించి,వారికి మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు తనయుడు డా.అఖిలేష్ అవగాహన కల్పించారు. బాబుషూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంను ఉమ్మడి తెలుగుదేశం-జనసేన పార్టీ లు హామీగా ఇస్తున్న బాబు సూపర్ - 6 పథకాలలో భాగమైన మహాశక్తి పథకం ద్వారా 18 సం. పైబడిన ప్రతి స్త్రీకి "ఆడబిడ్డ నిధి" క్రింద నెలకు రూ 1500 లు వారి ఖాతాలో జమ చేయడం. "తల్లికి వందనం" పథకం క్రింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15 వేలు అందివ్వడంజరుగుతుందన్నారు. "దీపం" పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందివ్వడం "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టు లేని ప్రయాణం,ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి క్రింద నెలకు రూ 3 వేలు,అన్నదాత పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకి ఏడాదికి రూ 20 వేలు ఆర్థిక సాయం. బి సి లకు రక్షణ చటం.బి సి లకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్నివిధాలా అండగా నిలవడంపేదలను సంపన్ను లను చేయడం,ఐదేళ్ల కాలంలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పార్టీల సూపర్ 6 కార్యక్రమం గురుంచి అందరిలో చర్చ జరిగే విధానంలో అదేవిధంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసే విషయంలో ప్రజలకు చైతన్యం కలిగించే విధానంలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు.

రాబోయే ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ అభ్యర్థి గా పోటీచేయుచున్న నక్కా ఆనందబాబు గారిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ను వేసి మా నాన్న గారి ని గెలిపించవలసిందిగా కోరుచున్నానన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు వాకా శేషుబాబు,బట్టు మల్లికార్జునరావు మోటూరు పుణ్య శ్రీనివాసరావు,మండవ రామ కోటేశ్వరావు,అనగాని ఏడుకొండలు,జొన్నాదుల వెంకటేశ్వరరావు,రాయన ప్రసాదరావు,వేములపల్లి జగన్నాథం, కూరపాటి రఘురామయ్య, కనపర్తి సుందర్రావు, పోకూరి సురేంద్ర, గోవర్ధనగిరి విజయ్, బుర్ర షరాబంది,ఎర్రగళ్ల సాంబశివరావు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ఆర్టిసి నోడల్ అధికారిగా పూర్ణ



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం కుందుర్తి గ్రామానికి చెందిన వల్లెపు పూర్ణచందర్రావు బాపట్ల జిల్లా ఆర్టీసీ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా నియమితులయ్యారు ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని బాపట్ల జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి విజయ్ కుమార్ రెడ్డి నుంచి ఆయన అందుకున్నారు ప్రస్తుతం పూర్ణచంద్రరావు బాపట్ల ఆర్టీసీలో ఇంచార్జ్ పర్సనల్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు.

## సూపర్ సిక్స్‌తో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి ఉజ్వల భవిషత్తు ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తేనే సాధ్యమైతుందని ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రజా గళం ఎన్నికల శంఖారావంలో భాగంగా శనివారం స్థానిక నల్లగాంధీ బొమ్మ ముంతావారి సెంటర్, గరల్స్ హైస్కూల్, సంఘం థియేటర్, ఆంధ్ర రత్న రోడ్డు మీదుగా కూరగాయల మార్కెట్, బ్రహ్మంగారి చెట్టు, శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామి దేవస్థానం, తెల్లగాంధీ బొమ్మ వరకు ఎన్నికల ప్రచారాన్ని ఎంఎం కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.3వేల పింఛన్, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు రూ.1500లు, ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లి పథకం కింద ఎంత మంది పిల్లలు చదువుకుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున వస్తామని, ఇంటింటికి మంచినీటి పథకం ద్వారా సురక్షిత నీరు అందజేస్తామని, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం అందజేస్తామని, యువగళం కింద నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు.



## కరణంకు మద్దతుగా వాడరేవు వాసులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తిని పలువురు వాడరేవు వాసులు కలుసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకు మద్దతు తెలిపారు. మండలలోని వాడరేవు గ్రామంలో సుమారు 40 కుటుంబాల వారు శనివారం కరణం బలరాంను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు విజయంలో మా వంతు పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరిపిల్లి రాము, గరికిన రాజు, ఓసుపల్లి రమణ, చప్పం యేసు, అములయ్య, ఓసుపిల్లి తాతయ్య, పెర్ల రాజా రావు, యేసుపిల్లి సమరం, ఎరిపిల్లి మురళి, పిక్కి సత్యారావు, ఎరిపిల్లి బబ్లూ తదితర గ్రామ పెద్దలు, గ్రామస్థులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్స వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి



నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ పండిత్ దీన్ దయాలో ఉపాధ్యాయ స్థాపించిన భారతీయ జనతా పార్టీలో ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంగా భారతదేశంలో అనేక పర్యాయాలు బిజెపి భారతదేశంలో అధికారంలోకి వచ్చిందని వారి ఆశయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ పనిచేయాలని ప్రస్తుతం త్యాగమూర్తులు, వాజ్పాయ్ ఆశయాలను అమలు పరచడానికి ప్రస్తుత ప్రధానమంత్రి నాయకత్వంలో దేశం మొత్తం మీద సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల లక్ష్మీదేవి, యువ మార్చా పట్టణ అధ్యక్షులు చిలుకూరి వేణుగోపాల్ రెడ్డి, ఒంటేరు కృష్ణ, షేక్ కరీం బాషా, రేపని గోపి, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శాతరాజుపల్లి వెంకట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఉమ్మడి ప్రభుత్వంతో అన్ని వర్గాలకు సంక్షేమం

### - టిడిపి సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం న్యాయం జరుగుతుందని టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు అన్నారు. టీడీపీ అధిస్థానం పిలువుమేరకు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ప్రజాసంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఆనికాళ్ళపల్లె, నల్లమడుగుల పంచాయతీలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికివందనం కింద 15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి 20వేలు, ప్రతి మహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగ భృతి లేదా ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్



ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ అరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(వెంకీ), క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, షేక్ అబ్దుల్లా, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), షేక్ అక్బర్, యడవల్లి నారాయణరెడ్డి, షేక్ ఖాజావలి, యస్.కొండయ్య, వి.శ్రీనివాసరెడ్డి, మండల టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## విజయానికి మీరందరూ సహకరించండి

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి విజయానికి మీరందరూ పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్లో శనివారం ఎంఎం కొండయ్య వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎంఎం కొండయ్య చేతుల మీదుగా కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి, పేరాల దీన జన సేవా అన్నదాన సంఘానికి ఒక్కొక్క బియ్యం బస్తాను అందజేయించారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కురిచేడు వైయస్సార్సీపి ప్రధాన కార్యాలయం శనివారం బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు మండల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు మధ్య ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి బుజ్జి, యానాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ పలువురు బూచేపల్లి అభిమానులు వైఎస్సార్ సీపీ నాయకులు శివ ప్రసాద్



రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించారు. ముఖ్యంగా బూచపల్లి శివప్రసాద్ రెడ్డి గడిచిన 25 సంవత్సరాలు పైబడి దర్శి నియోజకవర్గం ప్రజలపై మమకారం, అభిమానం, పెంచుకొని ప్రజల సేవ కోసం నిత్యం తపిస్తూ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ఒకే రకంగా ప్రజలకు సేవ చేసే మార్గాన్నించుకున్నారని 'మానవసేవయే మాధవసేవ' అనే పదానికి భాష్యం చెబుతూ తల్లిదండ్రుల నుండి అలవర్చుకొని దాన్ని 100% ప్రతినిత్యం అనునిత్యం ప్రజల్లో అందుబాటులో ఉంటూ అనేక రకాల సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే తమ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు వారి వంతు విద్యా మెటీరియల్ అందజేస్తూ అందరి అభిమానాన్ని చూడకున్నారని అలాంటి వ్యక్తులను ఆదరించాల్సిన బాధ్యత మనకున్నదని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే రాబోయే ఎన్నికల్లో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని వైఎస్ఆర్సిపి తరపున మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కేకు పంచుకొని కేరింతల కొడుతూ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుపై చీరాల డిఎస్‌పీ విచారణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరాంపురం గ్రామానికి చెందిన ఆబోతు విమలమ్మ భర్త వెంకటేశ్వర్లు, వారి కుటుంబ సభ్యులకు చెందిన పొలం మోదేపల్లి గ్రామ ఇలాకాలో ఉన్నటువంటి 19 సెంట్లు వ్యవసాయ భూమి సర్వేనెంబర్ 372/11 వివాదంలో ఆబోతు విమలమ్మ వేసుకున్న జొన్న పంటను అదే గ్రామానికి చెందిన ఆలోకం హరిబాబు, ఆలోకం చిన్నమ్మాయి, ఆలోకం రామచంద్రయ్య, ఆలోకం శివయ్య, అనువారు వేసుకున్న పంటను ఫిబ్రవరి 20వ తేది ఉదయం 11:30 గంటల ప్రాంతంలో ట్రాక్టర్‌తో వచ్చి (నోటవేటర్) ధ్వంసం చేసిన కులం పేరుతో తిట్టి దౌర్జన్యం చేసిన సంఘటనపై 4/3/24 తేదీన అద్దంకి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 90/24 ఎస్సీ, ఎస్టీ కేసుగా నమోదు అయినది. పై ఘటనపై శనివారం చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ సంఘటన స్థలానికి వచ్చి ధ్వంసం చేసిన జొన్న పైరు వేసిన పొలం పరిశీలించి సాక్షులను పిలిపించి జరిగిన ఆస్తి నష్టం విలువ మీపై ఎవరు దాడి చేశారు మీ పంటను ఎవరు ధ్వంసం చేశారని ఫిర్యాదు చేసిన ఆబోతు విమలమ్మ, వారి కుటుంబ సభ్యులు సాక్షులను విచారించడం జరిగినది. ఈ కులం పేరుతో తిట్టి అడ్డు వచ్చిన సాక్షులను తిట్టి దౌర్జన్యం చేసిన ఆ లోకం హరిబాబు వారి ముఠాను అరెస్టు చేయాలని డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్‌ని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు ఉన్నారు.



## సొంతగూటికి చేరిన కోఆప్షన్ మెంబెర్ దమ్మల జనార్ధన్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో ఇటీవల వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన గిద్దలూరు మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబెర్, ఆర్యవైశ్య ప్రముఖులు దమ్మల జనార్ధన్ తిరిగి గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి , గిద్దలూరు



మున్సిపాలిటీ కౌన్సిలర్స్, వైసీపీ నాయకుల, ఆర్యవైశ్య ప్రముఖల సమక్షంలో శనివారం తిరిగి సొంతగూటికి వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి వారికీ వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# దేనువకొండకు చెందిన 17 మంది వాలంటీర్లు రాజీనామా

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని దేనువకొండ గ్రామానికి చెందిన 17 మంది వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. అనంతరం పట్టణంలోని అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద ఇన్చార్జి పానెం హనిమి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరుస్తూ సేవలు అందిస్తున్న తమకు రాజకీయాలు ఆపాదించి తెలుగుదేశం పార్టీ నేతలు తమ సేవలకు అడ్డు తగిలి ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశారని దీంతో మన స్థాపానికి గురై రాజీనామాలు చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, దేనువకొండ సొసైటీ అధ్యక్షులు ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.



# మేమంతా సిద్ధం బస్సుయాత్ర సభను జయప్రదం చేయండి

పొదిలి మేజర్ న్యూస్: ఒంగోలు మార్కాపురం రహదారిలోని దొనకొండ అడ్డ రోడ్ వద్ద ఆదివారం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యే మేమంతా సిద్ధం సభను జయప్రదం చేయాలని వైకాపా నాయకులు కంబాలపాడు మాజీ సర్పంచ్ బీసీ సెల్ నాయకులు పులిగోర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు నరసింహులు తిరుపతిరావు, బోనం వెంకటేశ్వరరావు , మైల ఓంకారం, లోమోడ వెంకటేశ్వర్లు అన్నారు. కార్యకర్తల అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో వెళ్లి సభను జయప్రదం చేయాలని కోరారు.



## బూచేపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యక్కలి

పొదిలి మేజర్ న్యూస్: దర్శి మాజీ ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు ఆయన నివాసంలో కలిసి పొదిలి శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శాలువా కప్పి పుల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు తూమ్ బలరెడ్డి, దొడ్డ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మేమంతా సిద్ధం సభ ప్రాంగణము పరిశీలించిన ఎర్రం రెడ్డి

పొదిలి మేజర్ న్యూస్: దొనకొండ రోడ్డు వద్ద మేమంతా సిద్ధం సభ ఏర్పాటలను పరిశీలించిన రాష్ట్ర రెడ్డి జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎర్రం వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ జగన్ సీఎం అయితేనే పేద ప్రజలకి సంక్షేమ పథకాలు కొనసాగింపు రాష్ట్రం అభివృద్ధి అవుతుంది అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# కరణం వెంకటేష్ డాక్టర్లతో భేటి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు నియోజకవర్గంలోని ప్రైవేట్ డాక్టర్లతో సమావేశం అయ్యారు. స్థానిక ఐఎంఏ హాలులో శనివారం కరణం వెంకటేష్‌బాబు డాక్టర్లు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు డాక్టర్లు చేస్తున్న వైద్య సేవలను కొనియాడుతూ ప్రశంచారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ డాక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు: ఎంపిపి యద్దనపూడి

## – చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలల్లో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు కలగకుండా నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు కోరారు. శనివారం చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్యసమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించాలన్నారు. నీటి సరఫరా క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే ఎప్పటికప్పుడు సకాలంలో స్పందించి వాటిని త్వరగా పరిష్కరించేలా సమన్వయం చేసుకోవాలన్నారు. చేతి పంపులు మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపిపి సూచించారు. విద్యుత్తు శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం దిగువ మరియు మధ్యతరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం జ్టిఇట://ఇఝటంటడ్బుజజ్బిట.జౌరి.జీ వెబ్‌సైట్ పేరుతో సౌర విద్యుత్తు పథకం ప్రారంబించబడినదని, దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. సరాసరి నెల వారి విద్యుత్తు వినియోగం 0 నుంచి 150 యూనిట్లు, సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ కెపాసిటీ 1 కి.వా.నుండి 2 కి.వా.వరకు రూ.30 వేల నుండి రూ.60 వేల వరకు సబ్సీడి, 150 నుంచి 300 యూనిట్లు, 2 కి.వా నుండి 3 కి.వా వరకు రూ.60 వేల నుండి రూ.78 వేల వరకు సబ్సీడి, 300 యూనిట్లు, 300 కి.వా. రూ.78 వేలు సబ్సీడి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రాఘవేంద్ర, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ ఏ.ఓ.సీతారామారావు, ఇఓఆర్‌డి శ్రీనివాసులు, కార్యాలయ ఉద్యోగులు రవి, జె.పి. (జయప్రకాష్) తదితరులు పాల్గొన్నారు.

## 'బూచేపల్లి' కి పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః దర్శి వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చీమకుర్తికి నుండి దర్శికి భారీగా వైఎస్సార్ పార్టీ శ్రేణులు, బూచేపల్లి అభిమానులు తరలివెళ్లి డా.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి పుట్టిన రోజు మేడకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. బూచేపల్లి శివప్రసాదు రెడ్డి పుట్టిన రోజు కేక్‌ను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావుతో కలసి ఆయన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు భారీగా హాజరైనారు.

# మేమంతా సిద్ధం... మీరంతా సిద్ధమా

## - మంత్రి ఆదిమూలపు

జరుగుమల్లి మేజర్ న్యూస్ మేమంతా సిద్ధం మీరంతా సిద్ధమా అంటూ రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు వెళ్తున్నారు. శనివారం మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామపంచాయతీ పరిధిలో సాదువారిపాలెం గ్రామంలో పల్లె పల్లెకు సురేష్ అన్న కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ మండల ఉపాధ్యక్షులు బత్తిన మదన్ మనోహర్ దుంప అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా గ్రామాల్లో పల్లెల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా ఈ ఐదు సంవత్సరాలు మంచి జరిగే ఉంటేనే జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొంది ఉంటేనే ఓటు వేసి మళ్లీ జగన్ను సీఎం చేయాలని కంకణం కట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, జరుగుమల్లి గ్రామ సర్పంచ్ కె.పున్నారావు, సాదువారిపాలెం గ్రామ వైసిపి నాయకులు సురేష్, శీను పాల్గొన్నారు.



## గుర్రాల మడుగు ఎస్సీ కాలనీలో కందుల వేణుగోపాల్ రెడ్డి ఇంటింటా కందుల ప్రచారం

కొనకనమిట్ల మేజర్‌న్యూస్: మండలంలోని గుర్రాల మడుగు ఎస్సీ కాలనీలో మార్కాపురం టిడిపి అభ్యర్థి తమ్ముడు కందుల వేణుగోపాల్ రెడ్డి ఇంటింటి కందుల కార్యక్రమంలో భాగంగా ప్రచారం శనివారం నిర్వహించారు ప్రచారం శనివారం నిర్వహించారు. టిడిపి అమలు చేయాల్సిన 6 గ్యారెంటీల పథకాల గురించి వివరిస్తూ ఇంటింట తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, గోట్లగట్టు సర్పంచ్ పెరిక సుకుదేవ్, మాజీ సర్పంచ్ గంట రమణారెడ్డి, బీసీ సెల్ నాయకులు అంకాల రోశయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇండియా కూటమిని గెలిపిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: బీజేపీకి మద్దతుగా ఉన్న పార్టీలను ఓడించి ఇండియా కూటమిని గెలిపిద్దామని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక పేరాల సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ కమిటీ



ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం వసంతరావు, సిహెచ్ గంగయ్య, ఎన్ బాబురావు, పి కొండయ్య తదితర సీపీఎం పార్టీ నాయకులు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

# ఐదుగురు వాలంటీర్లు రాజీనామా

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లరిపాలెం సచివాలయం పరిధిలోని కొత్త రెడ్డి పాలెం గ్రామానికి చెందిన 5గురు వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడివో రూతమ్మ, ఈఓఆర్డి శ్రీనివాసరావు లకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడతూ గత ఐదేళ్లుగా నిస్వార్ధంగా ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా సేవలందిస్తున్న తమపై దుష్ప్రచారం చేస్తున్న టిడిపి తీరును నిరసిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు. తమకు ఉపాధి చూపిన జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన గెలుపు కోసం నేటి నుండి వైసీపీ ప్రచారంలో పాల్గొంటామని, టిడిపి ఆటలు కట్టిస్తామన్నారు.



## ప్రజాప్రతినిధులతో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రజా ప్రతినిధులను గొట్టిపాటి లక్ష్మి పరిచయం చేసుకున్నారు. దర్శి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ భర్త లలిత సాగర్ పరిచయం చేసుకున్నారు. దరిశి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత సాగర్‌లు దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య గృహాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.



అలాగే మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సంగా తిరుపతి రావు గృహంకు, ఎంపీటీసీ 19వ వార్డు సభ్యులు దారం సుబ్బారావు గృహంలకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లక్ష్మిభర్త లలిత సాగర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి తమ గెలుపు కృషి చేయమని అభ్యర్థించారు. అనంతరం సంగా తిరుపతిరావు దంపతులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లక్ష్మి ఆమె భర్త లలిత సాగ ర్‌కు అలాగే నారపుశెట్టి పిచ్చయ్య ప్రముఖ కాంట్రాక్టర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కలవకోలను శేఖర్ పంతులును తిరుపతిరావు దంపతులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ దర్శి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరప్ తరుపున నారా భువనేశ్వరి కలిసిన బాదం రవి రెడ్డి

పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నారై యూరప్ తరుపున కిషోర్ బాబు చలసాని , విజయ్ అడుసుపల్లి, కృష్ణ ప్రసాద్ కాట్రగడ్డ, కృష్ణా వెల్లూరి, డాక్టర్ హరి ప్రసాద్ , అమర్నాథ్ పొట్లూరి, ప్రవీణ్ ఉన్నం తదితరులు సమన్వయంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కా పురం నియోజకవర్గం మండలం లోని కుంచేపల్లి గ్రామంలో బాదం రవి రెడ్డి అనేక సంక్షేమ పథకాలు నిర్వహించారు.



కుంచేపల్లి గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కుంచేపల్లి, ఉన్నగురవాయపాలెం, దాసర్లపల్లి లలో గల 713 ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు..దీని ద్వారా 300 కుటుంబాలు దాదాపుగా 7000 పైగా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా 2019 సంవత్సరంలో నారా భువనేశ్వరి కుంచేపల్లి గ్రామంకు వచ్చినప్పుడు అక్కడ రైతుల కోరిక మేరకు లిఫ్ట్ ఇరిగేషన్ చేపడతామని హామీ ఇచ్చారు, చెప్పినట్టు గానే అప్పటి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారన్నారు. అప్పటి ప్రభుత్వం స్పందించి 464.60 లక్షల రూపాయలతో విడుదల చేసింది కానీ 2019 ఎన్నికల తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ని పక్కన పెట్టిందని విమర్శించారు. రాయలసీమ నిజం గెలవాలి యాత్రలో ఉన్న నారా భువనేశ్వరి గారిని బాదం రవి రెడ్డి కలిసి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ సంభందించిన సమస్యని వినతి పత్రం ద్వారా నారా భువనేశ్వరికి అందించాలన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ అంశానికి నారా భువనేశ్వరి స్పందించి ఎన్నారై యూరప్ ప్రతినిధుల బృందాన్ని ఆహ్వానించి మన ప్రభుత్వం రాగానే రైతుల కొరకు చేద్దాం రైతుల అభ్యున్నతికి, ఆర్థిక ఎదుగుదలకు ,పాడి పరిశ్రమ అభవృద్ధికి కృషి చేద్దాం అన్నారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ అంశాన్ని నారా భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్లినందుకు ఎన్నారై యూరప్ బృందాన్ని మార్కాపురం నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అభినందించారు.

# ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా





బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తన నియమావళి, సీజర్ మేనేజ్మెంట్ విధానాన్ని అధికారులు పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఎన్నికల నిర్వహణ, ముందస్తు సంసిద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో విజయవాడ నుంచి శనివారం ఆయన వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి అన్నారు. ఎక్స్ పెండేచర్ కమిటీ పనితీరుపై ప్రత్యేక పరిశీలకులు అన్ని జిల్లాలకు రానున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఓపికగా విని పరిష్కరించాలన్నారు. అధికారులు జవాబుదారీతనంతో బాధ్యతగా పనిచేయాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, నగదు, ఇతర బహుమతులు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రభుత్వ వాహనాలు, స్థలాలను వినియోగించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల కంట్రోల్ రూమ్, జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీపై ప్రజలలో విస్తృతమైన ప్రచారంతో అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలుసూచనలు చేశారు. ఈ సమావేశంలో బాపట్ల నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్వోలు, నోడల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నను సీఎం చేయాలి

### - పానెం చిన్న హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: చిన్నారుల చదువుల నుంచి అక్క చెల్లెమ్మల ఆర్థిక భరోసా వరకు నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే అని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు.గతంలో మాదిరిగానే చంద్రబాబుకు మహిళ లంతా బుద్ధి చెప్పాలని, మళ్లీ వైఎస్ జగన్ సీఎం అయితేనే ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.





శనివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు టిడిపి పార్టీ నుంచి వీడి చిన్న హనిమిరెడ్డి ఆద్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని కొత్త మల్లాయపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు, అబ్బారెడ్డి పార్థసారథి, జూపల్లి వీరాంజనేయులు, కొండూరి హనుమంత రావు, జూపల్లి అప్పయ్య, నేరెడుపల్లి నరసింహా రావు, లేమాటి వీరాంజనేయులు, జూపల్లి శ్రీనివాసరావు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పానెం చిన్న హనిమి రెడ్డి వారికి కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే గుంటుపల్లి గ్రామానికి చెందిన మద్దినేని రామారావు, ఉప్పలపాటి రామకృష్ణ టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరుతున్న సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఇంటూరి దంపతులు

కందుకూరు, మేజర్ న్యూస్ : మాల కొండ లో ని శ్రీ మల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు దర్శించు కున్నారు. మండ లంలో ని పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ను శనివారం కందు కూరు నియోజకవర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల ఎంఎల్ఏ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు దంపతులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సామంతపూడి జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్: మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఉపాధ్యక్షులు ఆయన నివాసంలో భారీ కేక్ కటింగ్ చేసి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి



పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల శేఖర్, ఇరుముడి కోటయ్య, యద్దనపూడి బ్రహ్మం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల మల్లికార్జున , ముని శ్రీను, సోడ లక్ష్మీనారాయణ మండల పట్టణ నాయకులు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.



## కాటంరాజు తిరునాళ్ళ మహోత్సవానికి ఆహ్వానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం అధ్యక్షులు ఓ.వెంకటయ్య అధ్యక్షతన కాటంరాజు తిరునాళ్ళ కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాటంరాజు దేవస్థానం అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ హాజరయ్యారు. ఈనెల 8వ తారీకు జరగబోవు కాటంరాజు తిరునాళ్ళ మహోత్సవానికి గిద్దలూరు నియోజకవర్గం నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై కాటంరాజు స్వామి కృపా-కటాక్షాలను పొందాలని ఆహ్వానించారు.



ప్రధాన కార్యదర్శి మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాటంరాజు తిరునాళ్ళను వైభవంగా ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. ఉపాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ తిరునాళ్ళ మహోత్సవానికి విచ్చేయు భక్తులందరికీ ప్రసాద వితరణ, మంచినీటి సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ తిరునాళ్ళకు కాటంరాజు భక్తులు, యాదవులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు గోపాల్ యాదవ్, రాజు యాదవ్, చల్లా కృష్ణ యాదవ్, సూర్యనారాయణ తదితరులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీరయ్య యాదవ్ ,విజయరామరాజు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, రాజయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కనిగిరి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా జడ్ ప్లస్ సెక్యూరిటీ నిమిత్తం పోలీసు వారి సూచనల మేరకు కనిగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని చింతలపాలెం, శంఖవరం, టకారిపాలెం, దేవాంగనగర్, కాశిరెడ్డి నగర్‌లలో మెయిన్ రహదారిలో ఎల్టీ, హెచ్‌టి రోడ్ క్రాసింగ్‌లు తొలగించి కార్యక్రమం ముగిసిన తర్వాత కలపడం జరుగుతుందన్నారు. కొంత మంది విద్యుత్ వినియోగదారులకు అంతరాయం జరుగుతుందని సహకరించాలని కోరారు. డిష్ వైర్లు కూడా తొలగించడం జరుగుతుందన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన నూకసాని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు ఆహ్వానం మేరకు ఉండవల్లిలో వారి నివాసంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు, పార్టీస్థితిగతులపై లోకేష్‌బాబు చర్చించారు. అదేవిధంగా ఒంగోలు పార్లమెంట్‌లో అనివార్య కారణాల వలన పోటీకి అవకాశం ఇవ్వలేకపోయామని నూకసానికి వివరించిన నారా లోకేష్, అదే విధంగా బడుగు బలహీన వర్గాలకు పార్టీ నుండి అండగా ఉంటామని, ప్రత్యేకించి జిల్లాపార్టీ అధ్యక్షుడిగా ఈ నాలుగు సంవత్సరాలలో తెలుగు దేశంపార్టీ అభివృద్ధికి కృషిచేసిన పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నూకసానికి రాష్ట్రస్థాయిలో గౌరవప్రదమైన స్థాయి కల్పిస్తామని లోకేష్ బాబు హామీ ఇచ్చారు.

# యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**ఓటర్లను ప్రలోభ పెట్టే డబ్బు, వస్తువులను అడ్డుకోవాలి**
**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫిర్యాదుల పరిష్కారానికి, అక్రమంగా నగదు, ఇతర వస్తువుల తరలింపును అడ్డుకోవడానికి మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలకు సంబంధిత అంశాలు, కేసులపై సమీక్షించారు. ప్రకాశం భవనం నుండి కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్ పాల్గొన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిఈఓ చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలిస్తున్న డబ్బు, ఇతర వస్తువులను సమర్థంగా నిలువరించి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్లో నమోదు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలని, కలెక్టర్లతో మరింత సమన్వయం చేసుకోవాలని ఎస్.పి.లకు సి.ఈ.ఓ. స్పష్టం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సి-విజిల్ యాప్‌లో వస్తున్న ఫిర్యాదులలో 95 శాతం పైగా కేసులను 100 నిముషాలలోపే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 5036 ఫారమ్-6 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని, వీటిని సత్వరమే క్లియర్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్‌కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, పోస్టల్ బ్యాలెట్స్ జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రచారంలో భాగంగా మూడవరోజు బాపట్ల మండలం కృపానగర్, సునామి కాలనీ, దానవాయిపేట,అడవిపల్లి పాలెం, రామాపురం, కొత్త ఓడరేవు, రామచంద్రాపురం, పాండురంగాపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రచారంలో భాగంగా మత్స్యకారులకు కళ్యాణ మండపం, కమిటీ హాలు, మర పడవల కోసం డీజిల్ బంకు, పిల్లలు చదువుకునేందుకు స్కూల్, రోడ్లు, నివాస స్థలాలు, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇవన్నీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం.. బలగం

**అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 25 వేల ఇళ్ళు**
**అన్నదాతల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక**
**స్వర్ణలో ఎన్నికల వ్యూహంపై దిశా నిర్దేశం**
**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు ప్రజలే నా బలం బలగమని, ప్రజల రక్షణ ప్రశాంతమైన పర్చూరే లక్ష్యంగా పాలన సాగిస్తామని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి అశాంతికి తావు లేకుండా హింసా సంస్కృతికి చరమగీతం పాడమన్నారు. ప్రజలందరికీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ఎన్నికల వరకే రాజకీయాలని అభివృద్ధి సంక్షేమమే తన లక్ష్యమన్నారు. అభివృద్ధి సంక్షేమంలో పర్చూరును రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు పాటుపడతానన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం మారడంతో మధ్యలో నిలిచిపోయాయని వాటిని పున ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటా న్నారు. అన్నదాతలకు అండగా రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో పాలన సాగిస్తామని పేర్కొన్నారు.

**ఏలూరి సమక్షంలో చేరికలు...**

మార్టూరు మండలం చిమ్మిరిబండ గ్రామం ఎస్సీ కాలనీ చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగు దేశంపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుడ్డు అయ్యన్న, దుడ్డు ఇమ్మానుయేలు, తాళ్లూరి పవన్ కుమార్, తాళ్లూరి నందయ్యలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

**మార్టూరు నుంచి కాపు సోదరులు చేరిక...**



మార్టూరు గ్రామానికి చెందిన పలువురు కాపు సోదరులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఎమ్మెల్యే ఏలూరి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలు చేరిన వారిలో సీనియర్ నాయకులు పెంట్యాల కాశీ, పెంట్యాల రమేష్, రామిశెట్టి వెంకటనారాయణ, పానుగంటి హనుమంతురావు తదితరులు ఉన్నారు.

**స్వర్ణలో ఎన్నికల వ్యూహంపై...**

రానున్న ఎన్నికలలో భారీ మెజారిటీ లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు స్వర్ణ గ్రామానికి చెందిన పలువురు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యవహంపై నాయకులకు పలు సూచనలు చేశారు. రాజకీయాలకతీతంగా తెలుగుదేశం ప్రభుత్వం ఆవశ్యకతను వివరించారు. నాయకులంతా కలిసికట్టుగా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి

**ఈతముక్కలలో దామచర్ల కుటుంబం ప్రచారం**

ఒంగోలు, కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సతీమణి నాగ సత్యలత విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని ఈతముక్కల గ్రామంలో కుమార్తెతో ఇంటింటా పర్యటించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి దామచర్ల జనార్ధన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గోరంట్ల రవికి లోకేష్ నుంచి పిలుపు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టీడీపీ ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్‌కు టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్ నుంచి పిలుపు రావడంతో ఉండవల్లిలోని నివాసంలో శనివారం మధ్యాహ్నం కలిశారు. పార్టీ స్థితిగతులు, సీటు ఇవ్వలేకపోవడానికి కారణాలను వివరిస్తూ కొద్దిరోజుల్లోనే తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది. 2016లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి, 2024లో దర్శి అసెంబ్లీ స్థానాల అభ్యర్థిత్వానికి చివరి నిమిషం వరకు వచ్చినట్లే వచ్చి మిస్ కావడంతో తనకు జరిగిన అన్యాయాన్ని లోకేష్‌కి వివరించినట్లుగా తెలుస్తుంది. ప్రతీదీ గమనిస్తున్న అధిష్టానం భవిష్యత్‌లో పార్టీకి మీ సేవలను వినియోగించుకుంటామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది. అధిష్టానం ఇచ్చిన భరోసాతో గోరంట్ల రవికుమార్ సంతృప్తి చెందినట్లుగా సమాచారం.



# 48, 9వ డివిజన్ల వైసిపి నేతలు టిడిపి తీర్థం

**దామచర్ల సమక్షంలో పార్టీలోకి చేరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 48వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు అడ్వకేట్ దండూరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నాగరాజులు 9వ డివిజన్‌కు చెందిన వైసీపీ యువత కందుల కోటి, చల్లా స్టాలిన్, కడియం స్టాలిన్, షేక్ రజాక్‌లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. వారి అనుచరులు సుమారుగా 25 మందికి కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్ విన్నర్స్ కప్పు విజేత సెయింట్ ఆన్స్ వాలీబాల్ జట్టు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, బి.టెక్ విద్యార్థులు నరసరావు పేటలోని జె.యన్.టి.యు.కే యానిర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి వారు నిర్వహించిన యమ్ఎక్స్ -2К24 ఫెస్టివల్ పోటీలలో వాలీబాల్ పోటీలలో విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలజె.యన్.టి.యు కే యానిర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి వారి యమ్ ఎక్స్ - 2К24 ఫెస్టివల్ (నేషనల్



యూత్ ఫెస్టివల్) సందర్భముగా జరిగిన జాతీయ స్థాయివాలీబాల్ పోటీలలో కళాశాల వాలీబాల్ జట్టు విన్నర్స్ గా గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ పోటీలలో ఆంద్రా తెలంగాణా రాష్ట్రాలలోని 24 కళాశాలల నుండి వాలీబాల్ జట్లు పాల్గొనగా, ఫైనల్ పోటీలో యన్. ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరు కళాశాలజట్టును ఓడించి విన్నర్స్ నిలచినట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, యం.రేవంత్ మణి వెంకట మణి కుమార్, కె.వెంకట శివా రెడ్డి, ఆర్.విష్ణు బాబు, యస్.తాతాజి, జి. సాయికృష్ణ, కె.ఆంట్రుూస్, జి. వెంకట రమణ తేజా రెడ్డి, కె.సాయి కుమార్, కె.సన్ని, యం.మణికంఠల జట్టు పాలొన్నట్లు తెలిపారు. విస్నర్స్ గా గెలుపొందిన ఈ జట్టుకు నగదు బహుమతి బహుకరించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వివిధవిభాగాధిపతులు, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు కళాశాల మేనేజరు ఆర్.వి.రమణ మూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వాలీ బాల్ జట్టు విద్యార్థులను అభినందించారు.

## నమ్మించి నట్టేట ముంచిన జగన్

### - సూపర్ సిక్స్ ప్రచారంలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలను జగన్మోహన్ రెడ్డి నమ్మించి నట్టేట ముంచాడని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో 280 బూత్ ఇంచార్జ్ గడ్డం రామారావు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని భగత్ సింగ్ రహదారి వద్ద నుంచి కందుకూరు బస్టాండ్ వరకు టిడిపి సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే టిడిపి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజారిటీతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, కొండిశెట్టి రమణయ్య, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), ఇర్రి కోటిరెడ్డి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, మన్నం రమణయ్య, గుత్తి మహేష్, దేవరపు మాల్యాద్రి, సాంబయ్య, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశమంటూ రాష్ట్రం నాశనం

### - టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపుదామని మాజీ ఎమ్మెల్యే టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి, వెలిగండ్ల మండలాలకు చెందిన వైసీపి నాయకులు టీడీపీలో చేరారు. పెద ఇర్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన 11 కుటుంబాలు, వెలిగండ్ల మండలం కంకణంపాడు అగ్రహారం కు చెందిన 15 కుటుంబాలు, కంకణంపాడుకు చెందిన 2 కుటుంబాలు, పాపిరెడ్డిపల్లికి చెందిన 3 కుటుంబాలు వైసీపిని వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్రెడ్డి ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు.



# మీ బిడ్డగా వస్తున్నా... ఆశీర్వదించండి





- పరిశ్రమలు తీసుకొస్తా.. లోకల్ గానే ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తా.
- త్రాగు, సాగునీటి పరిష్కారానికే తొలి ప్రాధాన్యం
- బుర్రాకు గుణపాఠం తప్పదు- ఇంటూరి నాగేశ్వరరావు
- మాలకొండస్వామి సాక్షిగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

వలేటివారిపాలెం , మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగిన ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయాన్నే స్థానిక నాయకులతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నాగేశ్వరరావు మాలకొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

తరువాత రామలింగాపురం, అయ్యవారిపల్లె, చుండి, కాకర్లపాలెం గ్రామాల్లో ప్రచారంతోపాటు.. ఆయాచోట్ల ప్రజలతో సమావేశమై ముఖాముఖి మాట్లాడారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను వారిచేతనే మాట్లాడించి, వాటి పరిష్కారంపై చర్చించారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

**బుర్రా మధుసూదన్ పై ఇంటూరి విమర్శల వర్షం...**

ఈ సందర్భంగా పలుచోట్ల నాగేశ్వరరావు, వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ పై విమర్శలజోరు పెంచారు. పక్క నియోజకవర్గం ఎమ్మెల్యేను ఇక్కడి అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు పంపారో కందుకూరు ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఐదేళ్లపాటు కనిగిరిలో అవినీతిని పెంచి పోషించి, అక్కడి ప్రజలను నిలువునా మోసం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈయన గారు మాకొద్దు అని జనం గోలచేసిన తర్వాతే, బుర్రా ను కందుకూరు పంపించారని ఎద్దేవా చేశారు. మధుసూదన్ అక్రమాలు తవ్వేకొద్దీ గుట్టలు గుట్టలుగా బయటకు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి వ్యక్తులు ఎక్కడివారికైనా మోసం చేస్తారని, రాబోయే ఎన్నికల్లో మధుసూదన్ కు గుణపాఠం చెప్పాలని నాగేశ్వరావు పిలుపునిచ్చారు.

**మీ సమస్యలు నేను తీరుస్తా...**

తన పుట్టి పెరిగింది ఇక్కడే కాబట్టి, స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని నాగేశ్వరరావు చెబుతూ... స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయించి ఇక్కడి వారికి ఇక్కడే ఉపాధి, ఉద్యోగాలు దొరికేటట్టు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయ్యవారిపల్లె, చుండి పంచాయతీలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, ఈ ఐదేళ్లలో ఒక్క గ్రామానికి కూడా గుక్కెడు మంచినీరు అందించలేని దౌర్భాగ్యపు పరిపాలన మనం చూశామని నాగేశ్వరరావు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వాటర్ స్కీములు, బోర్లు, పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని చెప్పారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించే బాధ్యత తనదన్నారు. అలాగే రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి ఈ పంచాయతీలలోని చెరువులకు సాగునీరు అందే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఇంకా ఇళ్ల స్థలాలు, పక్కాఇళ్ల నిర్మాణం, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

అంతకుముందు ప్రతి గ్రామంలో నాగేశ్వరరావుకు ఘనస్వాగతం పలకరించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు, ఆయనపై పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ, సత్కారాలు చేస్తూ గ్రామంలోకి తీసుకువెళ్లారు. ప్రతి గ్రామంలోనూ దేవాలయాల్లో పూజలు చేయించి నాగేశ్వరరావు ఆశీర్వచనాలు అందజేశారు.

మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్, మండల బిజెపి అధ్యక్షులు కర్ణ డేవిడ్, జనసేన జిల్లా నాయకులు దొరస్వామి నాయుడు, అయ్యవారిపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవుల నరేష్, చుండి గ్రామ పార్టీ చొప్పర రాఘవులు, నాయకులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ప్రగడ శ్రీనివాసులు, బండారు సోమరాజు, గొట్టిపాటి హరికృష్ణ, చెరుపల్లి సాంబయ్య, కామినేని వీరయ్య, నల్లమోతు రవీంద్ర, కామినేని రఘు, కోటేశ్వరరావు, పాలేటి కొండయ్య, కూడలి భాస్కర్, మంచాల వీరయ్య, రామలింగాపురం నరసింహం, కామినేని అశోక్, మేకల అశోక్, చొప్పర బ్రహ్మయ్య, నల్లబోతుల కొండలరావు, నల్లబోతుల అంకయ్య, వలేటి నరసింహం, పరిటాల భాస్కర్, వలేటి నరసింహం, బద్దిపూడి శిఖామణి, మోదేపల్లి నారాయణ, చుంచు శ్రీనివాసులు, ఇంటూరి రంగారావు, గొర్రెపాటి మాధవ, మాణికే కొండయ్య, ప్రగడ మోహన్, పంది లక్ష్మీనారాయణ, ఉన్నం పాండురంగారావు మరియు అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నా భర్తను ఆశీర్వదించండి: ఇంటూరి సౌజన్య

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సౌజన్య కందుకూరు పట్టణంలోని 16 వార్డు పెద్దబజార్లో శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా రావిచెట్టుకి పూజలు చేసి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ





మెజారిటీతో గెలిపించాలని దుకాణం దారులను, చిల్లర వ్యాపారస్తులను, తోపుడు బండ్ల వ్యాపారస్తులను అభ్యర్థించారు. ఆర్యవైశ్యుల ఇళ్లకు వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు రాజ్యలక్ష్మి, కల్లూరి శైలజ, వార్డు నాయకులు కోట కిషోర్, పబ్బిశెట్టి వరదరాజులు, కోట నరసింహం, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, కంకణాల వెంకటేశ్వర్లు, చీదెళ్ల పిచ్చయ్య, కొత్త వెంకటేశ్వర్లు, మురారిశెట్టి. రమేష్, మోదడుగు శ్రీను, కనికచర్ల శ్రీను,మురారిశెట్టి. సుబ్బారావు, పాదార్తి నారాయణ, కాకుమాని ప్రవీణ్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు




నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయా పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని మండల తహశీల్దారు ఏ. శ్రీశిల్ప అన్నారు. శనివారం స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో ఆమె చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్ర మంలో డిప్యూటీ తహశీల్దారు మస్తాన్‌రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డు ఇంటింటి ప్రచారంలో పుష్పలీల, పిడతల సరస్వతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యుడు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల, మాజీ జెడ్పిటిసి, 2019 బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పిడతల సరస్వతి గిద్దలూరు పట్టణం, 11వ వార్డులోని గాంధీ బొమ్మ సెంటర్, బ్రిటన్ స్ట్రీట్,వీధుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్డీఏ బలపరిచిన అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు సైకిల్ పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుచున్నాము. ఈ ప్రచార కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

## వి హెచ్ పి సభ్యులు వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని పాత బస్టాండ్ దగ్గర వెంకటేశ్వరస్వామి గుడిలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామం, గోవిందా నామాలు, లక్ష్మి స్తోత్రం, పాటలు పాడటం జరిగింది.అలాగే రజని వెంకటేశ్వరస్వామి యొక్క మహత్యం గురించి వివరించారు అనంతరం శ్రీ రామ నవమి ఉత్సవసమితి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవములు కార్యక్రమం సందర్భంగా బండ్రెడ్డి రజని 4000 రూపాయలు శ్రీరామ నవమి ఉత్సవ కమిటీకి చందా అందించారు. ఈకార్యక్రమంలో వి హెచ్ పి కార్యవర్గ సభ్యులు, భక్తులు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.



# బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: బిఎన్ విజయకుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని దొడ్డవరం గ్రామంలో జరిగే జయహో బీసీ సదస్సు కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సదస్సులో విజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు రక్షణ చట్టణం టీడీపీతోనే సాధ్యం అవ్వుతుంది. 50 సంవత్సరలకే బీసీలకు 4వేల రూపాయలు పెన్షన్ వస్తుంది. స్థానిక బీసీలకు రిజర్వేషన్ తగ్గింపుపై గురించి మాట్లాడారు. మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే అధర్నా వంటి పథకాలు మళ్ళీ వస్తాయి. రజక, వడ్డెర నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ లకు తాగిన ప్రాధాన్యత కలిపిస్తాము అని అన్నారు. 2024 మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని ఆశీర్వాదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మండల జనసేన అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, బీజేపీ మండల అధ్యక్షులు చెన్నూపల్లి రమణ, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల రామాంజి పాల్గొన్నారు.

**తెల్లబాడులో............**

మండలం తెల్లబాడు గ్రామంలో జరిగే జయహో బీసీ సదసు కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని ఆశీర్వాదించాలని కోరిన సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజ య్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మండల జనసేన అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, బీజేపీ మండల అధ్యక్షులు చెన్నూపల్లి రమ, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల రామాంజి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మం దపల్లి శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు అనిల్, కొండపల్లి పవన్, అనంతలక్ష్మి, బలిపేద్ది బాలకృష్ణ, వడ్డెంపూడి శ్రీనివాసరావు, దుర్గ భవాని, డోప్పా వెంకట శేషయ్య, గడ్డం రవి, గోరంట్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ సెక్రటరీ మోరబోయిన సురేష్, వెంకట్రావు , దుర్గ, బత్తుల శ్రీను, మండలం టీడీపీ జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మందపల్లి శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు అనిల్, కొండపల్లి పవన్, అనంతలక్ష్మి, వడ్డెంపూడి శ్రీనివాసరావు, దుర్గ భవాని, డోప్పా వెంకట శేషయ్య, గడ్డం రవి, గోరంట్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ సెక్రటరీ మోరబోయిన సురేష్, వెంకట్రావు, దుర్గ, బత్తుల శ్రీను, మండలం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న కందుల రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న కందుల రోహిత్ రెడ్డి, రావి కపిల్ రెడ్డి, తోలుతగా ప్రచారానికి ఎస్‌సి పాలెంకు విచ్చేసిన కందుల రోహిత్ రెడ్డి, రావి కపిల్ రెడ్డి, ఉడుముల చిన్నపరెడ్డి, పుచ్చనూతల గోపినాధ్ చౌదరికి వనపర్తి నాగేంద్ర పూలమాలతో శాలువాతో సత్కరించి సాధరస్వాగతం పలికారు అనంతరం ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియచేశారు. యన్డిఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని ఓటు వేసి గెలిపించాలని కందుల రోహిత్ రెడ్డి కోరారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చ నూతల గోపీనాథ్ చౌదరి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, తర్లుపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతు కట్ల సుబ్బయ్యయాదవ్, టిడిపి మండల నాయకులు కాలంగి శ్రీనివాసులు, లక్ష్మయ్య, ఈర్ల వెంకటయ్య, కుందురు చిన్న కాశిరెడ్డి, గుర్రపు సాల నరసింహ, గోసు వెంకటేశ్వర్లు, ఈర్ల పెద్ద కాశయ్య, వెన్న వెంకటరెడ్డి, వెన్న రాజారాం రెడ్డి, తర్లుపాడుమండల ఐటిడి పి అధ్యక్షులు శ్యామ్, గ్రామ ఐటీడీపీ అధ్యక్షులు గణేష్, బెనర్జీ, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘానికి చెందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వారు భారీ సంఖ్యలో దాసరి వెంకట్రావు, పాల కీర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి. నాగేశ్వరరావు సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారం దరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తావ ని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెలిచెర్ల ప్రభాకర్, దాసరి వెంకటేశ్వర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలనలో రైతులకు కన్నీరే



కంభం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి వ్యవసాయాన్ని దండుగ చేశాడని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా 5వ రోజు కంభం మండలంలోని లింగోజీపల్లె, తెల్లదిన్నె, ఎల్.కోట, ఔరంగాబాద్, నడింపల్లె, సైదాపురం, కందులాపురం, సూరేపల్లె, రావిపాడు, జంగంగుంట్ల, కాగితాల గూడెం, హాజరత్ గూడెం, దర్గా, దేవనగరం, పెద్దనల్లకాల్వ, చిన్న నల్లకాల్వ, లింగాపురం, ఎర్రబాలెం గ్రామాలలో పర్యటించిన వారు గ్రామ పెద్దలు, మహిళలు, రైతులను, అవ్వ తాతలను ప్రతీ ఒక్కరిని కలుసుకొని నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులను పట్టించుకోక పోగా పంట పొలాల మోటార్లకు మీటర్లు బిగించి రైతుల నడ్డి విరిచిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రైతులకు యేటా రూ. 5 వేల రూపాయలు అందించటం జరుగుతుందన్నారు. అదే విధంగా మహిళా సంక్షేమం కోసం మహాశక్తి పథకం, బీసీల సంక్షేమం కోసం బీసీ రక్షణ చట్టం వంటి పథకాలతో సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్దిగా పోటీ చేయుచున్న తనకు, ఎంపీ అభ్యర్దిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభను జయప్రదం చేయండి: గంటా పిలుపు



పామూరు, మేజర్‌న్యూస్: సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన మేము సిద్ధం సభ నేడు పొదిలిలో జరుగుతుందని సభను విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటా రమణయ్య తెలిపారు. ఈ సభకు నియోజవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలన్నారు.

## 8వ రోజు ఎన్నికల ప్రచారంలో పుష్పలీల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఆడబిడ్డల ఉన్నత చదువులకు తెలుగుదేశం అండగా నిలుస్తుందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల మహిళలకు వివరించారు. గిద్దలూరు పట్టణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 8వ రోజు, 11వార్డులో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎలిశెట్టి వెంకటప్ప బిల్లా రమేష్ కొప్పు కార్తీక్ 11వ వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత బాగుపడాలంటే సైకిల్ గెలవాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురంలో మన ఊరు మన ఉగ్ర కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తీసుకువెళ్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బాగుంట శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటేసి మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. యువతకుఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు నాయుడు రావాలని రాష్ట్రం మత్తులో మునిగిపోయిందని యువత పెడదారి పడుతున్నారని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. అనంతరం హనుమంతపురం పంచాయితీలోగల నారాయపల్లి, రంగంపేట గ్రామాల్లో, క్యాలెండర్లు పంపిణీ చేసి, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కుందూరు నారాయణరెడ్డి, మురహారి నరసయ్య, ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, బ్రహ్మం గౌడ్, చావలి చిన్న వెంకటేశ్వర్లు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, కత్తి తిరుపాలు, కత్తి అజయ్, వెన్న శ్రీనివాసులు రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, పరిసపోగు యేసయ్య, మోర శశికాంత్ రెడ్డి, నాలి గంగాధర్, మేకల పోలయ్య, పెంచికల రామకృష్ణ, శివ, తాతపూడి బుజ్జి, పగడాల శ్రీరాములురెడ్డి, పోతురాజు వీరబ్రహ్మం, సుమిత్ర తిరుపతిరెడ్డి, వెలనాటి చిన్న కోటయ్య, ఆకుపాటి శ్రీనివాసులు, వద్దిపాటి లక్ష్మయ్య, కృపయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, హనుమంతపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చలికినీడి రాజేష్, నాగూరి కోటయ్య, బాలయ్య, జుట్టేబోయిన వెంకటేశ్వర్లు, బుర్రి చిన్న గురవయ్య, చిన్నయ్య, వెంకట చెన్నయ్య, బుర్రి నాగయ్య, బెల్లంకొండ రంగనాయకులు, బత్తుల పోలురాజు, బేతం ఎస్కేల్, రూబేన్, మురళి, దేవ సహాయం, శివ, సుబ్బు, శెట్టి దేవ సహాయం, బత్తుల కొండయ్య, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓ అనుమతి తప్పని సరి



దర్శి, మేజర్‌న్యూస్: రాజకీయ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఎన్నికల ఆర్‌ఓ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని దర్శి ఆర్‌ఓ లోకేశ్వరరావు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో దీనిపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని ముందస్తు అనుమతి తీసుకోకుండా ఏ రాజకీయ కార్యకలాపాలు నిర్వహించినా, అదే విధంగా అనుమతి తీసుకున్న తర్వాత అనుమతి పొందిన విధంగా కాకుండా ఇతరత్రా ఏ విధమైన రాజకీయ కార్యకలాపాలు నిర్వహించినా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు కింద ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశాలకు అనుగుణంగా కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన బండి రమేష్

- ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం రక్తదానం



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్న గర్భిణీ మహిళలకు ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు తెలపడంతో విషయం తెలుసుకున్న టిడిపి యువ నేత పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ పిలుపుమేరకు రక్తదాత ఆకుపాటి మిత్ర బృందం సభ్యులు బండి రమేష్ శనివారం మహిళకు రక్తదానం అందజేశారు. ఆకుపాటి వెంకటేష్‌కు ఒక ఫోన్ కాల్ చేయగానే మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానంకు ముందుకు వచ్చి రక్త దాత చేత రక్తదానం చేయించడం పట్ల అభినందించారు.

# నాగరాజుపల్లి నుంచి తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విసిపికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో మువ్వా వెంకటేశ్వర్లు, పసుపులేటి రాంబాబు, చొప్పరపు హరిబాబు, బద్దేటి వెంకటేశ్వర్లు, మిరియాల శ్రీనివాసరావు, బడేటి వెంకట్రావు, తెల్లపాటి అంకమ్మరావు, బద్దేటి వెంకటేష్, కుందేటి నాగేశ్వరరావు, మిరియాల ఏడుకండలు, సత్తెనపల్లి విజయ్ కుమార్, పసుపులేటి రామాంజనేయులు,అన్నంగి లక్ష్మీనారాయణ, కొండెబోయిన హరి కేశవ, షేక్ ముస్తఫా, మాగులూటి పెద్ద వెంకయ్య, కుడుములపల్లి రామారావు, కళ్లేపల్లి కృష్ణంరాజు, కుడుములపల్లి బాలకృష్ణ, కోటగిరి హరిబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు తెలు గుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. నాయకులు సమ న్వయంతో ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు 'ఎస్ఎస్ఎన్' లక్ష్యం

- పేద విద్యార్థులకు 30 శాతం ఉచిత విద్య
- ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ఎస్ఎస్ఎన్ లక్ష్యమని విద్యా సంస్థల ఛైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు శనివారం పత్రికా ప్రకటన ద్వారా ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్, ప్రిన్సిపాల్ వై. సత్యనారాయణరెడ్డి తెలిపారు. కొత్త కోర్సులు, సరికొత్త విద్యా విధానాలతో ముందుకు సాగిపోతున్న మీ, మా విద్యాసంస్థ ఎస్.ఎస్.ఎన్. అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం తమ విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు ర్యాంకులు, బంగారు పథకాలు యూనివర్శిటీ స్థాయిలో 11సార్లు ఉత్తమ కళాశాల అవార్డులు సాధించిన మీ, మా విద్యాసంస్థ ఎస్.ఎస్.ఎన్. అని తెలిపారు. ప్రకాశం జిల్లాలోనే రెసిడెన్షియల్ విధానానికి శ్రీకారం చుట్టి తల్లిదండ్రుల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్న మీ, మా విద్యాసంస్థ ఎస్.ఎస్.ఎన్. ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం నుండి పేద, మెరిట్ విద్యార్థులకు ఉచిత విద్యను అందించడానికి ముందుకు వస్తోందన్నారు. మంగమూరు రోడ్డు ఎస్.ఎస్.ఎన్.డిగ్రీ కళాశాల అన్ని గ్రూపులలో 802 సీట్లు ఉండగా మేము ప్రవేశపెట్టిన 30 శాతం ఉచిత విద్యలో 240 సీట్లను 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు కేటాయిస్తున్నామన్నారు. ఎస్.ఎస్. ఎన్. జూనియర్ కళాశాలలో (లాయరుపేట) ఎం.పి.సీ., బైపిసీ, సీఈసీ గ్రూపులలో 700 సీట్లు ఉండగా 210 సీట్లు ఉచిత విద్యకు కేటాయిస్తున్నట్లు తెలియజేశారు.

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

- ఉగ్రను గెలిపించండి - జిటిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరపల్లి గ్రామం నందు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమం క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం గెలవాలంటే సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలి కనిగిరి బాగుపడాలంటే ఉగ్ర అన్న గెలవాలని ప్రతి ఇంటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగింది. గత ప్రభుత్వాలు ఇసుక మాఫియా మద్యం మాఫియా కోకేన్ మాఫియాతో కాలయాపన చేశారని రాబోయే ప్రభుత్వం పేద ప్రజల తరపున నిలుస్తుందని అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుస్తారని ప్రతి పేదవాడికి ఆకలితిచ్చేందుకు మన ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహిస్తున్న అమ్మ క్యాంటీన్, కంటి ఆపరేషన్లు చేయించడం జరిగాయని మరోసారి ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనదరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాటి శేషయ్య, ఆర్‌టిఆర్ కూడలి దశరథ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.